RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 73, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 15 - జూన్ - 2026 , వెల రూ.5/-

జూలై 9న అయతోల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు!

- ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీకి సంబంధించిన ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించే అంత్యక్రియల పూర్తి షెడ్యూల్‌ను ఇరాన్ అధికారులు ప్రకటించారు.
- అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త వైమానిక దాడుల్లో ఖమేనీ మరణించినట్లు పేర్కొంటూ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఆయన అంత్యక్రియలు ఐదు రోజులపాటు వివిధ నగరాల్లో నిర్వహించనున్నారు. మిగతా 2లో



యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!

- ఇరాన్‌తో ఒప్పందం కొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం
- నెతన్యాహుకు ట్రంప్ ఫోన్‌లో స్పష్టమైన సందేశం
- 60 రోజుల కాల్పుల విరమణకు ప్రతిపాదనలు



ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. మిగతా 2లో

‘మీ ఎస్పీకి బీఆర్ఎస్‌పై అంత ప్రేమ ఎందుకు?’


సిరిసిల్ల ఎస్పీపై బండి సంజయ్ ఆగ్రహం.. ఎందుకంటే..
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతేపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
సిరిసిల్లలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ‘మన బడి -- మన బాధ్యత’ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే హాజరు కాకపోవడంపై బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ‘మన బడి -- మన బాధ్యత’ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే మిగతా 2లో

కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం.. వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- ఆమెకు సంబంధించిన వివరాలను లీక్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ నేత
- అంతర్గత విచారణ ప్రారంభమైందన్న మహేశ్ గౌడ్



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ మిగతా 2లో



ఈ విజయాలు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి మరో గొప్ప మైలురాయి

- రక్షణ రంగంలో డీఆర్‌డీవో సరికొత్త చరిత్ర సృష్టించింది.
- భారత్ వరుసగా 3 కీలక క్షిపణి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడంపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.

రక్షణ రంగంలో డీఆర్‌డీవో సరికొత్త చరిత్ర సృష్టించింది. భారత్ వరుసగా 3 కీలక క్షిపణి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడంపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు మిగతా 2లో



జూలై 9న అయతోల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు!

ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీకి సంబంధించిన ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించే అంత్యక్రియల పూర్తి షెడ్యూల్‌ను ఇరాన్ అధికారులు ప్రకటించారు.అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త వైమానిక దాడుల్లో ఖమేనీ మరణించినట్లు పేర్కొంటూ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఆయన అంత్యక్రియలు ఐదు రోజులపాటు వివిధ నగరాల్లో నిర్వహించనున్నారు. చివరిగా జూలై 9న పవిత్ర నగరం మషద్‌లో ఖననం చేయనున్నట్లు వెల్లడించారు. ఇమామ్ ఆరోహణ స్మారక కమిటీ(ది కమిటీ ఫర్ ది కామెమోరటైన్ ఆఫ్ ది అసెన్షన్ ఆఫ్ ది ముజాహిద్ మార్టిర్ ఇమాం) జూన్ 13న విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. జూలై 4, 5 తేదీలలో టెహ్రాన్‌లోని ఇమామ్ ఖొమేనీ మొసల్లాలో ప్రజల సందర్శనార్థం వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం జూలై 6న టెహ్రాన్ నగరంలో భారీ అంత్యక్రియల ఊరేగింపు జరగనుంది. జూలై 7న పవిత్ర నగరమైన ఖోమ్‌లో మరో ఊరేగింపు నిర్వహిస్తారు.ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ఇమామ్ సజ్జాద్ అమరత్వ దినానికి ముందు రోజు అయిన జూలై 9న మషద్‌లో తుది అంత్యక్రియలు జరుగుతాయి. ఈ కార్యక్రమం ఇమామ్ రెజా మందిరం వద్ద ఖననంతో ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఖమేనీతో పాటు మరణించిన ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ మిస్బా అల్-హుదా బఖేరీ కనీ, సయ్యిదా బుష్రా హోస్సేనీ ఖమేనీ, జహ్రా హద్దాద్ అడెల్, జహ్రా మొహమ్మది గోల్పాయెగానిలను కూడా అదే వేదుకల్లో ఖననం చేయనున్నట్లు ప్రకటించారు. 1989లో ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు అయతొల్లా రుహొల్లా ఖొమేనీ మరణం అనంతరం సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అలీ ఖమేనీ దాదాపు 35 ఏళ్లపాటు దేశానికి నాయకత్వం వహించారు. ఆయన మరణానంతరం మార్చి 4న అంత్యక్రియలు నిర్వహించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, ప్రాంతీయ ఘర్షణలు మరియు భద్రతా పరిస్థితుల కారణంగా కార్యక్రమాన్ని పలుమార్లు వాయిదా వేశారు.

యుద్ధాన్ని ముగించేందుకు సమయం ఆసన్నమైంది మిత్రమా!

ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశముందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. "ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది" అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం.అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని ఇరు దేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇజ్రాయెల్ ఆందోళనలను ఒప్పందంలో పరిగణనలోకి తీసుకుంటారని ట్రంప్‌పై తనకు నమ్మకం ఉందని ఆయన చెప్పినట్లు అధికారులు వెల్లడించారు.అయితే ప్రతిపాదిత ఒప్పందంపై ఇజ్రాయెల్ పూర్తిగా సంతృప్తిగా లేదని సమాచారం. ఆంక్షల సడలింపుతో ఇరాన్ చమురు విక్రయాలు పెంచుకొని ఆర్థికంగా బలపడొచ్చని, అదే సమయంలో అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేయకపోవచ్చని ఇజ్రాయెల్ వర్గాలు భావిస్తున్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ మాట్లాడుతూ.. అమెరికా తన ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం కుదుర్చుకుంటున్నప్పటికీ ఇరాన్ అణు కార్యక్రమం, క్షిపణులు, అనుబంధ తీవ్రవాద సంస్థల విషయంలో తమ భద్రతా ఆందోళనలు కాపాడాలని ఆశిస్తున్నామని చెప్పారు.న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికా-ఇరాన్ మధ్య త్వరలో ఓ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరే అవకాశం ఉంది. ఇందులో 60 రోజుల కాల్పుల విరమణ, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు, అణు కార్యక్రమంపై తదుపరి చర్చలకు మార్గం సుగమం చేసే అంశాలు ఉండనున్నాయి. అలాగే హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ పోర్టులపై అమెరికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది

జిల్లా మంత్రులు ఇద్దరు అసమర్థులే

జిల్లాకు సీఎం ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, నిధుల సాధనలోనూ జిల్లా మంత్రులు విఫలం చెందారని దుయ్యబట్టారు.నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన, పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు ప్రతి రోజు బీఎల్‌వోతో పాటే ఇల్లులు తిరుగుతూ అన్ని పరిశీలించాలని సూచించారు.అందరి ఓట్లు కాపాడేలా పకడ్బందీగా పని చేయాలని,అనుమానం వస్తే వెంటనే ఆర్డీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు.ఈ నెల 17న పెద్ద స్కామ్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నల్గొండకు వస్తున్నాడని తెలిపారు. హ్యాండ్లూమ్ అన్ని వట్టివేనని, కమిషన్ల కోసమే హంగామా సృష్టిస్తున్నారని విమర్శించారు. కోతల వెంకట్ రెడ్డి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు అడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నల్గొండకు వచ్చిన ప్రతిసారి నిధులిచ్చి అభివృద్ధి చేశారని , మెడికల్ కాలేజీలు, భగీరథ పథకం, రూ.1300 కోట్లతో నల్గొండ పట్టణం అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.అయితే ఇద్దరు మంత్రులు స్కామ్ లు, మిల్లర్ల వద్ద మూడుపులు తీసుకుంటూ చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు.పోయేలా ఉన్న మంత్రి పదవిని కాపాడుకునేందుకు కోమటిరెడ్డి రేవంత్‌ను కాకా పెట్టేందుకు సభ పెడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు.తన తమ్ముడికి పదవి వచ్చి తన పదవి పోయేలా ఉందని,అందుకే హడావుడి చేస్తూ షో పుటప్ చేస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వాల జిల్లా ఇన్‌చార్జి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, డా.గాదరి కిశోర్ కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ,కంచర్ల కృష్ణారెడ్డి , బూత్ లెవల్ ఏజెంట్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లపై జరుగుతున్న దాడులపై రేవంత్ రెడ్డి స్పందించాలి

కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనలో తీవ్రంగా గాయపడి నిమ్స్ లో చికిత్స పొందుతున్న చిన్నారిని ఇవాళ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. మైనర్లపై రోజూ దారుణాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఇటువంటి దారుణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనలో నిందితుడిని ఉరితీసి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే బాలికకు నెలకు రూ.50 వేల పించన్, తల్లిదండ్రులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఉప్పల్ భగాయత్‌లో జూలై 2న భూపోరాటం చేసి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్‌ను బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇచ్చే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని విమర్శించారు. వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి ఇస్తామన్న భూమి ఇవ్వాల్సిందేనన్నారు. కొంత మంది వ్యక్తులు, శక్తులు తెలంగాణ వాదం మీద దాడి చేస్తూ తెలంగాణ స్ఫూర్తిని దెబ్బతీసే కుట్ర చేస్తున్నారన్నారని విమర్శించారు. వాళ్ల కుట్రలను తిప్పికొట్టేలా భూపోరాటాన్ని విజయవంతం చేయాలని యువత, మహిళలకు కవిత పిలుపునిచ్చారు.

కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం..

వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. మీనాక్షిపై ఒక కేసు ఉన్నట్టు తెలంగాణ కాంగ్రెస్ నేతే లీక్ ఇచ్చాడని బీజేపీ నేత ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఎక్కడ పొరపాటు జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు అనే విషయాలపై ఇప్పటికే అంతర్గత విచారణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడ లోపం జరిగిందో, ఎవరి పాత్ర ఉందో సమగ్రంగా సమీక్షిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో ఉండి ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్ట్‌లను త్వరలోనే గుర్తిస్తామని మహేశ్ గౌడ్ హెచ్చరించారు. "లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలో అందరికీ తెలుస్తుంది" అని అన్నారు. నామినేషన్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకత్వం సంకేతాలు ఇచ్చింది. అంతర్గత విచారణ వేగం పుంజుకోవడంతో లీకుల వెనుక ఉన్న అసలు వ్యక్తులు త్వరలోనే బయటపడే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ విజయాలు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి మరో గొప్ప మైలురాయి

సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ రక్షణ రంగం మరింత బలపడుతోందన్నారు. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన బహుళ-స్థాయి బాలిస్టిక్ క్షిపణిని రక్షణ వ్యవస్థ విజయవంతంగా పరీక్షించిందని అన్నారు. మధ్య శ్రేణి నౌకాదళ యాంటీ-షిప్ క్షిపణిని కూడా విజయవంతంగా పరీక్షించినట్లు తెలిపారు. ఈ విజయాలు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి మరో గొప్ప మైలురాయిగా నిలిచాయన్నారు.దేశ భద్రతను మరింత బలోపేతం చేసే కీలక అడుగులు ఇవి అని రాంచందర్ రావు చెప్పుకొచ్చారు. ఆధునిక క్షిపణి రక్షణ సామర్థ్యాలు కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ నిలిచిందన్నారు. ఈ చరిత్రాత్మక విజయానికి కృషి చేసిన డీఆర్‌డీవోశాస్త్రవేత్తలు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారి అంకితభావం సురక్షితమైన, స్వావలంబనతో కూడిన, వికసిత భారత నిర్మాణానికి బలాన్ని అందిస్తోందని ఎక్స్‌లో రాంచందర్ రావు పోస్ట్ చేశారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చి తీరుతామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. మహిళలకు రాజకీయ భాగస్వామ్యం పెంచేవరకూ విశ్రమించబోమని.. ఇది మోదీ గ్యారంటీ అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని.. దానివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని ఆయన తెలిపారు. అన్ని పక్షాలనూ ఒప్పించి జమిలి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో మేధావులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్‌నాథ్‌సింగ్.. బీజేపీ ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి కాక రాబోయే తరం గురించి ఆలోచిస్తుందని చెప్పారు. "ఏ వ్యాధికి ఏ మందు కావాలో అది మన వద్ద ఉంది.. వ్యాధుల నుంచి ప్రపంచదేశాలను రక్షించే వ్యాక్సిన్ ఎంత ఉందో, శత్రువులను తుత్తునియలు చేసే బ్రహ్మోస్ కూడా ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. మన రక్షణ రంగ ఎగుమతులు రూ.39 వేల కోట్లకు చేరాయని, ప్రపంచ వ్యాప్తంగా వంద దేశాలకు ఈ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని రాజ్‌నాథ్ వివరించారు. వచ్చే ఐదేళ్లలో మన ఎగుమతులను 2 ట్రిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

క్యాబినెట్ ఎప్పుడు విస్తరించాలో అప్పుడే విస్తరిస్తాం.

ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఓటు చోరీ చేయలేక సీటు చోరీ చేశారు. రిటర్నింగ్ అధికారి తప్పు చేశారు. రిటర్నింగ్ అధికారి తప్పు చేశారు. లేని బలంతో మూడో అభ్యర్థిని పెట్టడం అంటేనే బీజేపీ ముందుగానే కుట్రలకు తెరలేపిందనేది అర్థమవుతుంది. బిజెపి కుట్రను డైవర్ట్ చేసేందుకు, కాంగ్రెస్ కోవర్టులని దుష్ప్రచారం చేస్తున్నారు' అని విమర్శించారు.'శాంతి భద్రతల కారణంతో మేం కూడా పవన్ కళ్యాణ్ మీటింగుకు అనుమతి ఇవ్వలేదు. పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు మా మంత్రులు జవాబు ఇచ్చారు. రాష్ట్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎలా?, హిట్లర్ నాకు ఆదర్శం కాదు. నా మాటలను మీడియా వక్రీకరించింది. హైడ్రా పదం ఎక్కడి నుంచి వచ్చిందో అని మాత్రమే చెప్పాను. క్యాబినెట్ ఎప్పుడు విస్తరించాలో అప్పుడే విస్తరిస్తాం. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వ సంబంధాలే నరేంద్ర మోదీతో ఉన్నాయి. కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం ఎప్పుడైనా కిషన్ రెడ్డి ప్రధానికి లేఖ రాశారా?, కేంద్ర మంత్రుల వద్దకు కిషన్ రెడ్డితో పాటే నేను వస్తా. జూలైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్ సమావేశం ఉంటుంది. తుమ్మిడి హట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వం ఇచ్చేలా సహకరించాలి. కేటీఆర్ చెప్పినట్టు కిషన్ రెడ్డి ఢిల్లీలో డాన్స్ చేస్తున్నారు. 8 మంది ఎంపీలు కేంద్రంతో పట్టుపడితే ప్రాజెక్టులు ఎందుకు రావు. ఈటెల రాజేందర్ నియోజకవర్గానికి మెట్రో రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. ఈటల రాజేందర్ కు వ్యతిరేకంగా కిషన్ రెడ్డి అనుచరులే ఫ్లెక్సీలు కట్టారు. కిషన్ రెడ్డి నెగటివ్ ఎనర్జీ నేను పాజిటివ్ ఎనర్జీ. స్కూలు ఫీజుల నియంత్రణపై మీడియా గట్టిగా రాస్తే నేను చర్యలు తీసుకుంటా' అని హెచ్చరించారు.తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు.ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.

శాఖల మధ్య సమన్వయం అవసరం

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా , విద్యుత్ శాఖ , వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు.ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ డీజీపీ , CURE స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు.

అమ్ముడుపోయే పార్టీగా కాంగ్రెస్.. షబ్బీర్ అలీ సాబ్ నిజాయితీగా చెప్పిండు

షబ్బీర్ అలీ సాబ్ నిన్న నిజాయితీగా చెప్పిండు.. కాంగ్రెస్ పార్టీలో పైసలు తీసుకొని అన్ని అమ్ముకుంటున్నరని చెప్పిండు. వాస్తవం అన్నారు. ఆనాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిరూ.50 కోట్లకు పీసీసీ అధ్యక్ష పదవి అమ్ముకుంటురని చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిని అమ్ముకున్నడు కాబట్టే రాహుల్ గాంధీ కూడా ఏమీ చేయలేని అసక్తతలో ఉన్నడని కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్ ఆమె నిజాయితీగా ఉంటే రేవంత్ రెడ్డితో పాపం ఆమెకు ఏదో పంచాయతీ పడ్డది. గరీబోళ్ల ఇండ్లు కూలగొట్టకు ఇది మంచి పద్ధతి కాదు... హైడ్రా, మూసీ పేరు మీద గరీబోళ్ల ఇండ్లను నాశనం చేస్తున్నవ్ పార్టీకి చెడ్డపేరొస్తున్నదంటే ఆమెపై పగపట్టిండు.. మోఖా కోసం చూసి బీజేపీ పార్టీవాళ్లకు ఉప్పందించిండు. మీనాక్ష నటరాజన్ నామినేషన్ కూడా ఎగురగొట్టిర్రు. ఆమె మీద దొంగ కేసు పెట్టి.. నామినేషన్ ఎగరగొట్టేట్లు చేసిండు. సొంతపార్టీ వాళ్లకే న్యాయం చేయనోడు రాష్ట్రానికి న్యాయం చేస్తడా అని కేటీఆర్ ప్రశ్నించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మీనాక్షి నటరాజన్?పై రేవంత్ రెడ్డి పగబట్టారని ఆరోపించారు. హైడ్రా పేదల ఇళ్లు కూల్చడంపై రేవంత్ రెడ్డికి మీనాక్షికి మధ్య పంచాయితీ నడుస్తోందని అందువల్ల ఆమెపై పగబట్టి నామినేషన్ తిరస్కరించేలా రేవంత్ చేశారని ధ్వజమెత్తారు. ఇవాళ వేములవాడలో పర్యటించిన కేటీఆర్.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. మీనాక్షిపై లేని కేసు గురించి రేవంత్ బీజేపీకి సమాచారం ఇచ్చారని ఆరోపణలు గుప్పించారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి హామీలు పెక్కున పెట్టారన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కానీ కేసీఆర్ అప్పు చేసి రూ. 200 పెన్షన్ రూ. 2 వేలకు పెంచినట్లు చెప్పారు. పదేళ్లలో రైతులకు రూ.73 వేల కోట్ల రైతుబంధు జమ చేశారన్నారు. రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసి రేవంత్ ఒక్క మంచి పని చేశారా అని నిలదీశారు. సొంత పార్టీ వాళ్లకే న్యాయం చేయలేని రేవంత్.. రాష్ట్రానికి న్యాయం చేస్తాడా? అని విమర్శించాడు. కాంగ్రెస్ పార్టీలో పైసలకు పోస్టులు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ నాయకుడు షబ్బీర్ అలీ చెప్పాడు. డబ్బులు తీసుకొని సీఎం పోస్ట్ ఇచ్చిండు కాబట్టే రాహుల్ గాంధీ కూడా రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోతున్నారని ఫైర్ అయ్యారు.విమర్శలు గుప్పించారు.ప్రతిపక్ష నేత జగన్‌కు 'సీసీడీ' (క్రెడిట్ చోరీ డిజార్డర్) అనే జబ్బు ఉందని లోకేశ్ ఎద్దేవా చేశారు. తాము కష్టపడి గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తే, వాటి

భద్రాద్రి జిల్లాలో స్వల్ప భూకంపం.. భయాందోళనలో ప్రజలు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14, (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. రాత్రి 2:26 గంటల సమయంలో వచ్చిన ఈ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.8గా నమోదైనట్లు సమాచారం. భూకంప కేంద్రం రాజమండ్రికి వాయువ్య దిశగా సుమారు 111 కిలోమీటర్ల దూరంలో, భద్రాద్రి కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించారు. కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో కొద్ది సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.అయితే ఈ స్వల్ప భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భూకంపం సమాచారం వెలుగులోకి రావడంతో స్థానికులు సామాజిక మాధ్యమాల ద్వారా తమ అనుభవాలను పంచుకుంటున్నారు.

భద్రాచల దేవస్థానంలో మతపర పోస్టుల భర్తీకి రాత, మౌఖిక పరీక్షలు నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14, (నేటి శుభోదయ)భద్రాచల దేవస్థానంలో ఖాళీగా ఉన్న వివిధ హోదాల్లోని మతపర పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా, కమిషనర్ ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ జారీ చేసి వచ్చిన దరఖాస్తుదారులకు ఈరోజు హైదరాబాద్ కాచిగూడలోని తుల్జా భవన్ ధర్మశాలలో రాత మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అదనపు కమిషనర్ సమక్షంలో, చీఫ్ ఎగ్జామినర్ మరియు ఆయా పోస్టుల కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్, చీఫ్ ఎగ్జామినర్, కమిటీ సభ్యులు మరియు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14, (నేటి శుభోదయ),సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం – విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కర్రోళ్ల బాలకృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి గ్రామంలో విషాదాన్ని నింపగా, కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు.ఈ విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబాన్ని పరామర్శించి, తన తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే కాకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి రూ.12,500 సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. మొత్తంగా రూ.17,500 ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్త కుటుంబాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ మరవదని, అవసరమైన ప్రతి సందర్భంలో అండగా ఉంటుందని తెలిపారు.మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర సహాయాల కోసం కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆర్థిక సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్‌లు తైద పర్వతాలు, జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడూరు రాములు, దేవాదాయ కమిటీ అధ్యక్షుడు ఎదిరె మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మోటె శ్రీను, ఎదిరె శ్రీశైలం, గజ్జె యాదయ్య, కోడూరు వెంకటయ్య, రామస్వామి గౌడ్, పోరండ్ల సాయిలు, దన్నె శ్రీశైలం, కోడుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

50 సార్లు రక్తదానం చేసిన సమాజ సేవకులు బత్తిల అనిల్ కుమార్




నేటి శుభోదయం, సంగారెడ్డి ప్రతినిధి: రక్తదాన దినోత్సవం సందర్భంగా ఘన సన్మానంప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు,56 సార్లు రక్తదానం చేసి సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న బత్తుల అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజ అధ్యక్షులు గంధిగా రాజు గారు మాట్లాడుతూ, "రక్తదానం -- మహాదానం" అని పేర్కొన్నారు. మన ఒక్క రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.కార్యనిర్వాహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ, ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మరింత మంది రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారు. "మీ రక్తపు చుక్క -- ఎవరికో జీవన దీపం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ వీరు మహేందర్ , కశెట్టి రమేష్ , షాబాద్ వీరన్న గ తాటికొండ నాగనాథ్ , పాండురంగారెడ్డి గారు, బోసగిరి రమేష్ గారు తదితరులు పాల్గొని బత్తుల అనిల్ కుమార్ ని ఘనంగా సన్మానించారు.

ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా కోతుల స్వైర విహారం

మనుషులపై వరుస దాడులు చేస్తున్న వానరుల సైన్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని అనేక ప్రాంతాలలో కోతులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం రూరల్, అర్బన్ ఏరియాలో గల అన్ని గ్రామాలతో పాటు ఏన్కూరు , జూలూరుపాడు, కొత్తగూడెం, ఇల్లందు , మధిర, సత్తుపల్లి, పట్టణంలో, ఖమ్మం నగరంలో కూడా కొన్ని వందల సంఖ్యలో కోతులు ఇళ్లల్లోకి చొరబడి వస్తువులను నాశనం చేస్తున్నాయి. అలాగే పంట పొలాలను తోటలను వానర దండు విధ్వాంసాన్ని పాల్పడుతున్నాయి. ముఖ్యంగా స్కూలు పరిసర ప్రాంతాలలో సంచరించడం వల్ల పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల్లో నడిచిపోయే వ్యక్తులపై దాడికి పాల్పడుతున్న సంఘటనలు కూడా ఎదురవుతున్నాయి. కొన్ని వందల సంఖ్యలో పట్టణాల్లో చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తుంటే అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజల నుండి తీవ్ర గ్రాహవేషాలు వెలువెత్తుతున్నాయి. కోతులకు భయపడి వాటి నుండి రక్షణ పొందేందుకు ఇళ్ల యజమానులు సోలార్ కంచెలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే పాలేరు పరిధిలోని సత్యనారాయణపురం, ఏదులాపురం వంటి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాలలో కూడా కోతుల స్వైర విహారం ఎక్కువై పండ్ల తోటలను, ఆకుకూర తోటలను ధ్వంసం చేస్తున్నాయని అక్కడివారు ఆరోపిస్తున్నారు. వాటిని పట్టుకొని సుదూర ప్రాంతాలలో విడిచిపెట్టిన తిరిగి జనారణ్యంలోకి వచ్చి బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. కోతుల బాధ నుండి ప్రజలను కాపాడాలని అనేక గ్రామాల నుండి విజ్ఞప్తులు వెలువవుతున్నాయి. ఇటీవల ఒక వింత సంఘటన ఒక గ్రామంలో ఎదురైంది. తనను ఎన్నికలలో గెలిపిస్తే గ్రామాల్లో కోతులను నిర్మూలిస్తామని హామీ ఇచ్చి గెలిచిన అనంతరం తొలి వాగ్దానంగా కొన్ని వందల సంఖ్య కోతులను ఆ గ్రామంలో పట్టివేసి తన వాగ్దానాన్ని నిలుపుకున్నాడు. ఏది ఏమైనప్పటికీ జిల్లాలోని అనేక గ్రామాలలో, పట్టణాలలో కోతుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్నాయి. అధికారులు పాలకులు ఈ కోతుల భారి నుండి ప్రజలను కాపాడాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.



వరి ధాన్యం సేకరణలో తెలంగాణా రాష్ట్రం దేశంలోనే టాప్

– డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, నేటి శుభోదయ ::: వేసవిలో వరి ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే మొదటిదిగా నిలిచిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశపు అన్నపూర్ణగా మన తెలంగాణ రాష్ట్రం మరొకసారి రుజువు చేసిందని అన్నారు. ధాన్యం సేకరణలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 150 లక్షల టన్నుల వరి కొనుగోలు చేసి రికార్డు సాధించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 27 లక్షల మంది రైతుల ద్వారా వారి ఖాతాల్లో 35,537 కోట్ల రూపాయలు జమ చేసిందని కొత్వాల అన్నారు. వరి కొనుగోలు నుండి రవాణా, నిల్వ, మిల్లింగ్, చెల్లింపుల విషయాల్లో ప్రతి దశలో సమన్వయంతో అధికారులు పని చేసి శరవేగంగా కేవలం 48-72 గంటల్లోనే రైతులకు తమ పంటకు తగిన విలువను పొందేలా కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై అత్యంత చిత్తశుద్ధితో ఉందని కొత్వాల అన్నారు. రైతులు సంతోషంగా వుంటేనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల పేర్కొన్నారు.

"నగదు రహిత వైద్యాన్ని వెంటనే అందించాలి"

– ఖమ్మం జిల్లా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆఫీస్ బెరర్ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు ఎల్ గోపీచంద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంప్లాయ్ హెల్త్ కార్డ్ కి సంబంధించిన ట్రస్ట్ ను ఏర్పాటు చేయకుండా హడావిడిగా ఉద్యోగుల, పెన్షనర్ల వేతనాల నుండి 1.5 శాతం నగదు ని మే నెల వేతనాల నుండి మినహాయించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జేఏసీ సమావేశంలో నాలుగు రోజులలో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని ఆసుపత్రులకు మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపి రెండు వారాలు గడిచినను ఈనాటి వరకు ఏ ఒక్క చర్య చేపట్టలేదని తెలిపారు . ఈ మధ్యకాలంలో ఆసుపత్రి పాలైన వారు స్వంత ఖర్చులతోటే వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నగదు రహిత వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. సమావేశంలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు గత నాలుగు నెలలుగా జరిగిన కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా బాకీ ఉన్న ఆరు డిఏలను విడుదల చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, పెన్షనర్ల బకాయిలను ఒకే విడతలో విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, జూలై 6,7 తేదీన జరిగే ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల సదస్సు ను జయప్రదం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి ఝాన్సీ కుమారి, వై రవికుమార్,పి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వై శ్రీనివాసరావు, కే కుటుంబరావు, అంజయ్య,గణపతి, స్వామి, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, శివ నారాయణ, శ్రీధర్ రావు రామకృష్ణ ఉమేష్ లు పాల్గొన్నారు.



తొమ్మిది రేకులలో సేవా స్ఫూర్తి చాటిన కవిత

-కరుణాకర్ రెడ్డి-పోచమ్మ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని తొమ్మిది రేకుల గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమానికి సర్పంచ్ బీస కవిత--కరుణాకర్ రెడ్డి కుటుంబం ఉదారంగా స్పందించింది. గ్రామంలోని ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పోచమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం కోరగా, వెంటనే స్పందించిన కరుణాకర్ రెడ్డి తమ తండ్రి కీర్తిశేషులు బీస కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని వారి కుమారుడు బీస హనితేజ చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బీస కవిత మాట్లాడుతూ.. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తమ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజలకు అవసరమైన సమయంలో సహకారం అందిస్తామని పేర్కొన్నారు.పోచమ్మ గుడి నిర్మాణానికి సర్పంచ్ కుటుంబం అందించిన సహాయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు నరసింహారెడ్డి, పోగుల నర్సింహులు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్యతో పాటు పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న అక్రమ మద్యం విక్రయాలు

బెల్ట్ షాపులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖకు ప్రజల వినతి



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలో అక్రమ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ స్థానికులు ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని పలు కాలనీలు, గల్లీల్లో అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ బెల్ట్ షాపుల కారణంగా గ్రామంలో సామాజిక, ఆర్థిక సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా యువత మద్యం వ్యసనానికి గురవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారని తెలిపారు. తెల్లవారుజామునే మద్యం సేవించే వారి సంఖ్య పెరగడంతో కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులు కూడా ఈ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను కోరారు. ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు దృష్ట్యా వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తలసాని పవన్ కుమార్ రెడ్డి, బొజ్జం శ్రీశైలం, గంజాయి దశరథం, పోలేమని సతీష్, బైకని శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

విద్యాభివృద్ధికి చేయూతగా పుస్తకాల వితరణ

మోటమర్రి ఎస్సీ కాలనీలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందజేత

విద్యే భవిష్యత్తుకు బాట -- అనూష



రాథోడ్, బోసకల్, జూన్ 14: మండల పరిధిలోని మోటమర్రి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వేమిరెడ్డి అనూష ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కిండల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పుస్తకాల పంపిణీ, ఉపకార వేతనాల అందజేత, అనాథ పిల్లలకు బట్టల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కనకవల్లి జయమ్మ, పుల్లూరెడ్డి సత్యనారాయణ, మోదుగు ప్రభాకర్, జి.మణి, రాజు, బి.సురేష్, సునీత, వెంకటరమణ, పుష్పమ్మ, సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అబార్షన్లు చేస్తున్న ఆస్పత్రిలపై చర్యలు శూన్యమే...

– తెర వెనుక సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ

– అబార్షన్‌కు రూ.50వేల పైమాటే , లింగ నిర్ధారణ పరీక్షకు రూ.20వేల పైగా

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ప్రైవేటు ఆసుపత్రిలో అనేక దారుణ సంఘటనలు చోటు చేసుకుంటున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. ఆయా ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో కూడా అటువైపు చూడని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పై గత రెండు సంవత్సరాలుగా పలు ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. గతంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా పనిచేసిన కళావతి బాయి నుంచి ఇప్పటి అధికారి రామారావు వరకు ఎక్కడా కూడా కఠినంగా తనిఖీలు నిర్వహించిన జాడలు కనిపించికపోవడం శోచనీయం. కేవలం ఉద్యోగం చేస్తున్నాం నెల నెలా జీతం తీసుకుంటున్నాం కాబట్టి అంతవరకు మాత్రమే మా బాధ్యత అనే ధోరణి తో వ్యవహరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు చోటు చేసుకున్నాయి. కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న వరుస సంఘటనలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మీనా మీసాలు లెక్కిస్తున్నారు. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రిలో ఆర్ ఎం పి ల వ్యవస్థ చూస్తే ఖమ్మం నగరంలో గల అనేక ప్రైవేటు ఆసుపత్రిలో వారి మాటే శాసనం. వారికి నేలకు లక్షల రూపాయల మేర సంపాదించిన సంఘటనలు కోకొల్లలు. ఇది ఇలా ఉండగా ప్రైవేటు ఆసుపత్రులకు యాజమాన్యం , ఓనర్లు గా వ్యవహరిస్తున్న వారు సైతం ఇటీవల సొంత ఆసుపత్రుల నిర్మాణం పేరుతో పెద్ద మొత్తంలో ఆస్తులు, అంతస్తులు సంపాదించిన సందర్భాలు సైతం లేకపోలేదు. ఖమ్మం నగరంలో ఇదే వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. కేవలం కొందరు నీతి నిజాయితీ తో ఆసుపత్రిని నిర్వహిస్తే కనీసం వైద్యులకు, సిబ్బందికి కనీసం నెల నెలా జీతాలు ఇవ్వలేని ఆసుపత్రులు సైతం ఉన్నాయి అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొందరు వైద్యం పేదలకు అందుబాటులో ఉంచాలని సేవ చేస్తే వారంతా ఆస్తులు కోల్పోయి అప్పుల పాలయై ఉన్న ఆస్తులు, అంతస్తులు అమ్ముకునే స్థితికి దిగజారుతున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కనీసం అర్హత లేని వారు సైతం, డాక్టర్ అంటే దానికి అర్థం కూడా తెలియని వారు సైతం ఆసుపత్రులకు యాజమాన్యం, ఓనర్లు గా వ్యవహరిస్తున్న తీరు చూస్తే నవ్వితోపురుగాక అని చెప్పక తప్పదు. కొందరు వైద్యం అంటే దబ్బు వ్యామోహం కోసమే తాము నిర్వహణ చేస్తున్నాం అంటూ బహిరంగంగా చెప్పడం కొసమెరుపు. తాము నిర్వహించే ఆసుపత్రులకు వచ్చే రోగులను తీసుకుని వచ్చే ఆర్ ఎం పి లకు కమీషన్లు, రాజకీయ నాయకులకు చందాలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, జర్నలిస్టులకు సైతం నెల నెలా మామూళ్ల రూపంలో సహాయం చేస్తుంది నిజం కాదా అని ప్రశ్నిస్తున్న తీరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇప్పటికైనా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించి తమ చిత్తశుద్ధిని నిరూపించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అక్రమ అబార్షన్లు, లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్న ముఠాలు, ఆయా ఆసుపత్రిలో జరుగుతున్న చికిత్సలు పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బందే ఏకంగా అబార్షన్లు చేస్తున్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఇటీవల ఖమ్మం నగరంలో దీర్ఘకాలిక రోగికి శస్త్రచికిత్స చేస్తే అది వికటించి చనిపోయిన సంఘటనే ఉదాహరణ అని చెప్పక తప్పదు. ఇటీవల అనేక చోట్ల పలు ఆసుపత్రుల నిర్వాహకులు అక్రమంగా అబార్షన్ పేరుతో రేటు పెట్టి పెద్ద మొత్తంలో దోచేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. మరోవైపు మరో ఆసుపత్రిలో యువతి ఆరోగ్యం విషమించడంతో వెలుగులోకి వచ్చిన ఘటన కూడా ఇటీవల చర్చ జరుగుతోంది. ఖమ్మం నగరంలో పలు చోట్ల ఉన్న ఆసుపత్రులు లింగ నిర్ధారణ పరీక్షకు రూ.20 వేలు అంటూ ఆర్ ఎం పి లకు చెప్పడం కొసమెరుపు. ఇప్పటికైనా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

58 డివిజన్ నందు ప్రారంభం అయిన పనులను పరిశీలించిన శెట్టి రంగారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 14 ఖమ్మం :కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేసిన కోటి రూపాయల నిధులలో భాగంగా ఆదివారం డివిజన్ నందు పలు అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగింది. 58 డివిజన్ వివేకానంద నగర్ నందు ప్రారంభించిన పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు ఆధ్వర్యంలో పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి అశోక్ రెడ్డి, నెల్లూరి వీరభద్రం, వై పి ఎస్ రామయ్య, ధర్మయ్య, కాంట్రాక్టర్ పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల హయాంలో అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నారని డివిజన్ ప్రజలు తరపున మంత్రి తుమ్మల కు అభినందనలు తెలియ చేసారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

(ఎస్ జి పి ఎ టి) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెలిశోజు రామ మనోహర్



వరంగల్, ఖమ్మం, నేటి శుభోదయ ::: సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సతమతమవు తున్నారని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్ జి పి ఎ టి) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెలిశోజు రామ మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ గిర్మాజీపేటలోని సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఎస్ జి పి ఎ టి కాశీబుగ్గ యూనిట్ సమావేశం ఎం డి మదార్ సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ" హెల్త్ కార్డులకు సంబంధించి విధి విధానాలు లేకుండా, వైద్యశాలల ఎంపిక జరుగకుండా ,పెన్షనర్లకు సమాచారం లేకుండా ప్రీమియం మినహాయించడం శోచనీయమని ,రాష్ట్రప్రభుత్వం సత్వరం స్పందించి పెన్షనర్ల మానసిక ఆందోళనకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల పెన్షనరీ బకాయిలు సత్వరమే చెల్లించాలని, ప్రస్తుతం రిటైర్ అవుతున్నవారికి రిటైర్మెంట్ రోజుననే అన్ని రకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రు సుధీర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తుమ్మ వీరయ్య, గునిగంటి సాంబయ్య లు మాట్లాడుతూ" ఇప్పటివరకు బకాయిపడ్డ ఐదు విడతల కరువు భత్యం విడుదల చేయాలని,పి ఆర్ సి ని సత్వరమే అమలు చేయాలని " డిమాండ్ చేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి నిమ్మకాయల సదానందం మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరి సరిగా లేదని, పెన్షనర్లు చైతన్య వంతులై ,సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న ఉద్యమాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో పాల్గొన్న పెన్షనర్లకు బ్లూ చిప్ వరంగల్ 2 ప్రతినిధులు ఎం డి . పాషా,డి అవినాష్, సాత్విక్ లు ఇన్సూమ్ టాక్స్ ఈ ఫైలింగ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, వీరాస్వామి ,కుమారస్వామి,భిక్షపతి, యన్ సత్యనారాయణ ,పెద్దూరి పెద్దన్న,చంద్రమౌళి తో పాటు యూనిట్ సభ్యులు 80 మంది పాల్గొన్నారు.

కొలిక్కి వచ్చిన మత్స్యకారుల పంచాయతీ

- నేటి నుంచి చెరువుమాధారం చెరువులో చేపల వేట



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గత కొంత కాలంగా మత్స్యకారుల మధ్య నెలకొన్న పంచాయతీ ఎట్టకేలకు ముగిసింది. ఆదివారం చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సర్వ సభ్య సమావేశం ను నిర్వహించారు. చెరువులో చేపల వేట కు సంబంధించి సభ్యుల మధ్య అభిప్రాయబేధాలు ఉండటంతో కొంత కాలంగా వివాదం.జరుగుతుంది. ఆదివారం సమావేశంలో సభ్యుల మధ్య జరిగిన చర్చలలో కొలిక్కి వచ్చాయి. సభ్యులంతా ఏకగ్రీవం కు అమోదం తెలిపారు. చేపల వేట సాగించాలని తీర్మానించారు. సోమవారం నుంచి చేపల వేట సాగించాలని నిర్ణయించారు. రెండో రోజు సభ్యులకు ఇంటికే చేపల వాటాను పంపించాలని సభ్యులు కోరారు. మూడో రోజు గ్రామ ప్రజలకు రూ.100 చొప్పున విక్రయించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు ఖాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి వెన్నబోయిన పృధ్వీ, డైరెక్టర్స్ బలరాం, శేషయ్య, యడవల్లి వెంకమ్మ, సభ్యులు మస్తాన్, ధీరావత్ బాలాజీ, యడవల్లి సైదులు, వెన్నబోయిన శ్రీనివాసరావు, తేజావత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలి

- యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్య కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం తో పాటు, నాణ్యమైన విద్య ను అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ బడులను అనేక రూపాలలో అభివృద్ధి చేస్తుందని అన్నారు. సోమవారం నుంచి పాఠశాలల ప్రారంభం సందర్భంగా బడిబాటలో భాగంగా పాఠశాలలో చేర్పించాలని కోరారు. గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ బడుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.


భక్తి ప్రవృతులతో నాగసాయి గానామృతం

- భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం

- ఆధ్యాత్మిక కీర్తనలతో మార్మోగిన రామాలయం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్,నాగసాయి భజన బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ఎన్నెస్పీ రామగిరి రామాలయంలో బాణాపురంకు చెందిన ప్రముఖ భక్తిగీతాల గాయకులు రాయల నాగసాయి చేపట్టిన 14 గంటల నిర్విరామ హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతోంది. ఉదయం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం తెలంగాణ ముఖ్య సమన్వయకర్త వంజా మాలతినాయుడు,రామాలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకట నరసింహా చార్యులు పాల్గొన్నారు. 2024 లో రెండు అంతర్జాతీయ రికార్డులు కైవసం చేసుకున్న గాయకుడు నాగసాయి తాజాగా రెండు అంతర్జాతీయ,ఒక జాతీయ రికార్డులు సాధించాలనే దీక్షతో ఈ మహా క్రతువుకు పూనుకున్నారు. లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి హనుమాన్ భక్తులు,ఆధ్యాత్మిక సేవకులు,భజన బృందాలు వందలాదిగా తరలివచ్చారు.ప్రాంగణమంతా భక్త జన సందోహంతో నిండిపోయింది.రాత్రికి జరిగే కార్యక్రమంలో అతిధుల చేతులమీదుగా నాగసాయికి అవార్డులు ప్రదానం చేయబడతాయని కార్యక్రమ పర్యవేక్షకులు వెంకట నర్సింహాచార్యులు తెలిపారు. స్కౌట్స్‌అండ్ గైడ్స్ లీడర్ మైలవరపు గిరిజాదేవి,స్వరాజ్ ఆర్ట్స్ కుటుంబరావు,వ్యాఖ్యాత జల్లేపల్లి రమేష్,గాయకుడు ఆకుల గణపతిరాజు,మెజీషియన్ ఈశ్వర్ బహుదూర్,భిక్షపతి తదితరులు హాజరయ్యారు.



నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలి

- మార్క్ ఫెడ్ మొక్కజొన్నల డబ్బులు ఖాతాలో జమ చేయాలి - రైతులకు యూరియా ముందస్తుగా నిలవలు చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు తయారు చేసే కంపెనీలపై అంక్షలు విధించాలని గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం మండల కేంద్రంలోని రాయల వీరయ్య భవనం లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో తోటకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కువ శాతం నకిలీ విత్తనాలు తయారు చేసి రైతుల్ని నిలువున ముంచేస్తున్నారని, గతంలో నాసిరక విత్తనాలు నాటడం దిగుబడి రాక రైతుల పూర్తిస్థాయిలో నష్టపోయి పురుగులు కీటకాలు ఎక్కువగా ప్రత్యక్షమై పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నాసిరకం కంపెనీలపై దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు. అంతే కాకుండా మార్కెట్ కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయితున్న కానీ మొక్కజొన్నలు అమ్ముకున్న రైతులు ఖాతాలలో డబ్బులు తక్షణమే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా గత సీజన్లో రైతులు యూరియా కొరకు చాలా అవస్థలు పడిన పరిస్థితి చూశామన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. రైతాంగానికి ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇస్తేనే ఏ ప్రభుత్వమైనా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుగుల్ల గోపాలరావు, నాయకులు వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్, మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి, మడుపల్లి కిరణ్ బాబు, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు కాటబత్తిని వీరబాబు, లింగం కోటి, వాకా సీతారామిరెడ్డి, గద్దం రమణ, కోటేశ్వరరావు, నన్నక కృష్ణమూర్తి, జల్లేపల్లి పుల్లయ్య, రౌతు అప్పారావు, ఓబిన బోయిన అచ్చయ్య, బల్లి వీరయ్య, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: తిర్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బండి రమాదేవి భర్త రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మృతురాలి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీసీ స్టూడెంట్స్ యూనియన్ ఓయూ అధ్యక్షులు గోద రవీందర్, మరీదు మధు,తదితరులు బండి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, బండి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ అభివృద్ధికి సొంత ఇంటి స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి దానం చేయడం ఎంతో అభినందనీయం. సామాజిక కార్యక్రమాల్లో చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

క్రికెట్ లో ప్రావీణ్యతను చూపండి

- సక్సెస్ ఫుల్లీ గా సమ్మర్ క్యాంపు శిక్షణ తరగతులు - చిన్నారులకు ముగిసిన సమ్మర్ క్యాంపు క్రికెట్ శిక్షణ ప్రావీణ్యత ధ్రువపత్రం అందజేత - నిర్వాహకులు మతిన్, చిన్నారులను అభినందించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: చిన్నారులు, విద్యార్థులు ఒక వైపు విద్యనభ్య సిస్తూనే క్రికెట్ క్రీడారంగంలో తమ ప్రావీణ్యతను చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో గడిచిన వేసవి సెలవులలో డి ఎస్ ఏ ఆధ్వర్యంలో జరిగిన వేసవి కాల ప్రత్యేక క్రికెట్ శిక్షణలో అండర్ 8 -14 వరకు బాల, బాలికలు క్రికెట్ క్రీడలో ప్రత్యేక తర్ఫీదును పొందారని , అదే స్ఫూర్తితో పాఠశాల చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తూ పాఠశాలకు, ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి పిల్లవాడు ఉన్నత స్థాయి క్రీడాకారుడిగా ఎదగాలని కోరుతూ అహర్నిశలు తప్పిస్తున్న క్రికెట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జూనియర్ కోచ్ శ్రీనివాస్ ను, చిన్నారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారులు డాక్టర్ తుమ్మల యుగంధర్ తో కరచాలనం చేసి ఆనందోత్సవాల నడుమ ప్రత్యేక అనుభూతిని పొందారు. తొలుత చిన్నారుల పేరెంట్స్ డాక్టర్ తుమ్మల యుగంధర్ ను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ మాజీ చైర్మన్ మహమ్మద్ అశ్రీఫ్, ఫరీద్ తదితరులున్నారు.

ఏన్కూర్ సమస్యలపై స్పందించిన వైరా ఎమ్మెల్యే

--అధిక ధరలకు గ్యాస్, మినరల్ వాటర్.



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలో నిత్యావసర వస్తువులు, సేవల పేరుతో సాగుతున్న అక్రమ దందాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మినరల్ వాటర్‌ను రూ. 20లకు విక్రయించడం, గ్యాస్ సిలిండర్లను నిర్ణీత ధర కంటే అధికంగా అమ్ముతున్నారంటూ వేటూన్యూస్ 'డైలీ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు నల్లమోతు రమేష్ నేరుగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ వ్యాపారాల పట్ల వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏన్కూరు ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీని ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇకనైనా అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి, నాణ్యమైన సేవలు, ధరల అమలును నిరంతరం పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

గుట్టలు మాయం- గుట్ట మట్టేనా చెరువు మట్టేనా

- ఆ డాన్ కు ఏ పర్మిషన్ అవసరం లేదు...





ఖమ్మం, నేటి శుభోదయ ::: అతను ఓ శిఖండి, ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్షాన నిలబడి తన వ్యాపార లావాదావేవీలను చక్కదిద్దే విధంగా వ్యవహరిస్తున్న తీరు అప్పుడు, ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. గత రెండు దశాబ్దాలుగా గుట్టలను పిండి చేయాలన్నా, చెరువు మట్టిని స్వాహా చేయాలన్నా మట్టి మాఫీయా డాన్ తర్వాతనే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకులతో పైరవీలు చేపించుకోవడం లో ఇతనికి తిరుగేలేదు తెలంగాణ చరిత్రలోనే ఖమ్మం జిల్లాలో అక్రమ మైనింగ్ చేయడంలో చెయ్యి తిరిగిన మనిషిగా పేరుగాంచిన వ్యక్తి. గత ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులను అడ్డు పెట్టుకొని గత రెండు దశాబ్దాలుగా అక్రమ మైనింగ్ లో తిరుగులేకుండా చక్రం తిప్పుతున్న "డాన్ గా" ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులతో తిరుగుతూ, వాళ్లకు కావాల్సినవి సక్కదిద్దుతూ చీకటి వ్యాపారానికి రాజై రారాజుగా ఎదిగి వందల కోట్లు గడించాడు. రఘునాధపాలెం చుట్టుపక్కల ఏ మట్టి గుట్ట అయినా సరే తన జెసిబి లతో రాత్రికి రాత్రి కొన్ని వందల ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలించడంలో తనకు సాటి ఎవరూ రారు. చిన్న వ్యాపారం స్థాయి నుండి అక్రమ మైనింగ్ లో కోట్లు సంపాదించి , బిల్డర్ గా ఎదిగి అతను కట్టించే ప్రతి బిల్డింగ్ కు, ఇతర ప్లాట్లకు తన సొంత టిప్పర్లతో రాత్రి రాత్రి మట్టి తోలుకోవటం పాటు అధికారుల్ని శాసించే స్థాయికి ఎదిగాడు. గత మంత్రికి ఇతను చెప్పిందే వేదంగా శాసించే గలిగాడు. అదే తరహాలో ఇప్పుడున్న ఉన్నవాళ్లు కూడా అతను మాట వింటున్నారా ? గుట్టల మట్టి కొల్లగొడుటమే కాకుండా, చెరువు మట్టి కూడా వదలని మహా ఘనుడు, ఇంకా ఇప్పుడు కూడా ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వ భూములను, ప్రభుత్వాన్ని మోసం చేస్తూ చెరువు మట్టిని దోసుకుంటూ, గుట్టల మట్టిని ప్రతిరోజు అక్రమంగా, అన్యాయంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా వేల క్యూబిక్ మీటర్ల మట్టిని టిప్పర్లతో తోడుతూ రోజుకు లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారంటేనే అతని అ అక్రమార్జన ఎంతుందో అర్థం చేసుకోవాలి మరి. ఇంతవరకు ఏ అధికారి కూడా అటు వైపు వెళ్లి చూడలేదంటే మన అసమర్థ అధికారుల? అతని వేసే చిల్లర కి దాసోహం అయ్యారా ? "అక్రమ మట్టి దందా "నిర్వహిస్తున్న "మైనింగ్ సహకారంతో" అటు చెరువు మట్టి, ఇటు గుట్ట మట్టి " మాడు పూలు ఆరు కాయలుగా అక్రమ సంపాదన పేరుతో దోచుకున్న సంఘటన ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. రాత్రి 10 గంటల సమయంలో రఘునాధపాలెం చుట్టుపక్కల ఉన్న చెరువులో అక్రమంగా మట్టి తీస్తుంటే జెసిబి ని, టిప్పర్ ని అడ్డుకున్న గ్రామస్తులు, అధికారులకు తెలియజేయడంతో అధికారులు టిప్పర్ ని సీజ్ చేసి రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది . చెరువులో నుండి జెసిబి యంత్రాన్ని ఇంతవరకు తీయకుండా చెరువులో ఉండడం దానిపై చర్య తీసుకోకపోవడం అక్రమార్కుల ధైర్యానికి , అధికారుల పనితనానికి నిదర్శనంగా ఉంది అని చెప్పడానికి ఇంతకంటే మరో ఉదాహరణ అని చెప్పక తప్పదు.

ఉపాధి కూలీలకు నష్టం చేసే చర్యలను ఉపసంహరించుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వి బి జీ రాం జీగా పేరుమార్చి వ్యవసాయ కార్మికులకు నష్టం చేకూరిస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హెచ్చరించారు. ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దండి సురేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొట్టే వరకు ఉద్యమించాలన్నారు. యుపిఏ మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ సాధించిన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఎంజిఎన్ఆర్జిఏ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందన్నారు. దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లునిర్మించి ఇవ్వాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వివి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేసి ఎంజిఎన్ఆర్ఇజిఏ చట్టాన్ని కొన సాగించాలని, 200 రోజులు పని కల్పించాలని, 55 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు ఆరువేల ప్రభుత్వ పెన్షన్ ఇవ్వాలని, మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని తదితర డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసు, జిల్లా ఆఫీస్ బేరర్స్ మేళ్లచెరువు వీరబాబు, సింగారపు సత్యనారాయణ, పిట్టల రాంబాబు, అయోధ్య, గోగుల ఆది తదితరులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్ల ప్రతిభకు వేదికగా బోదునంపల్లి టోర్నీ

బ్యాట్‌ల మోత.. బౌలర్ల సవాల్.. ఫైనల్‌లో వెంకటాపూర్ తండా సత్తా

క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు తీసుకురండి: సర్పంచ్ నాగేశ్వర్



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని బోదునంపల్లి గ్రామంలో ఓపెన్ అండర్-18 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. టోర్నమెంట్ నిర్వహణకు గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్, డిప్యూటీ సర్పంచ్ హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు ఎదిరే బీరప్ప, పిప్పళ్ల నరేందర్ తదితరులు ఆర్థిక సహకారం అందించి క్రీడల అభివృద్ధికి తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.ఫైనల్ మ్యాచ్‌లో వెంకటాపూర్ తండా జట్టు మరియు బోదునంపల్లి జట్టు మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెంకటాపూర్ తండా జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. బోదునంపల్లి జట్టు పోరాడినా చివరికి రన్నరప్‌గా నిలిచింది.ఈ సందర్భంగా విజేతలకు కప్పులు, నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.7,116, రెండో బహుమతిగా రూ.3,116 అందజేశారు. సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ మాట్లాడుతూ.. గెలుపు-ఓటములు క్రీడల్లో సహజమని, యువత ఇలాంటి పోటీల్లో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇమ్మిడి శ్రీను, కుమ్మరి నరసింహ, మేల్‌గిరి యాదగిరి, వెంకటాపురం నరసింహ, ఎదిరే వెంకటేష్, బోయగడ్డ యాదగిరి తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

పుస్తకాలను అందజేస్తున్న క్యాస శ్రీనివాసరావు తదితరులు.

విద్యతో పాటు సంస్కారం నేర్పాలి - యామ ప్రశాంత్

కన్యకా భజన మండలి అధ్వర్యంలో 1000 మందికి ఉచిత పుస్తకాల పంపిణీ



సికింద్రాబాద్, జూన్ 14 (నేటి శుభోదయ): విద్యతో పాటు పిల్లలకు సంస్కారం నేర్పాలని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ భజన సమాజం అధ్యక్షులు యామ ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సికింద్రాబాద్ అవుల మందలో గల శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ భజన సమాజం 34వ వార్షికోత్సవం సందర్భంగా వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు ఉన్న బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్యాప్స్ గోల్డ్ అధినేత క్యాన శ్రీనివాస రావు, ప్రత్యేక ఆహ్వానితులుగా అన్నపూర్ణ ప్రసాద్ నేవ ట్రస్ట్ చైర్మన్ పాల్ల ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ్మన వేణుగోపాల్. కైలాస్ వివేక్, భజన సమాజం. చైర్మన్, దేవాలయ కమిటీ అధ్యర్థులు చందా బాలేందర్, ప్రాజెక్ట్ చైర్మన్ కట్ట శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి ఇరుకకుల్ల సత్యం, కోశాదికారి మొగడంపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు తొడపనూరి దిలీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి గంప వినోబా, ఆలయ కమిటీ కార్యదర్శి తమ్మి వెంకటేష్, కోశాదికారి. మనుసాని శరత్ కుమార్ లతో పాటు విద్యార్థులు. వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల అందజేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:కొండాపూర్ మండలం తొగర్‌పల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం భారీ ఖర్చులు కావడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు రూ.2 లక్షల ఖాజ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. సదాశివపేటలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఖాజ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఆపద సమయంలో అండగా నిలిచి సహాయం అందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్, పార్టీ జనరల్ సెక్రెటరీోవర్ధన్ రెడ్డి, సదాశిపేట మండల పార్టీ అధ్యక్షులు గొల్ల అంజన్న ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి , సైదాపూర్ సర్పంచ్ రామ గౌడ్,మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి , టెంటు బాలు ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రచిత్ , గంగయ్య, అమీర్ , హానక్ ,రాజు తదితరులు ఉన్నారు.



స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ , సంగారెడ్డిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ గారు పుష్పగుచ్ఛంతో శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం శిక్షణార్థులందరూ కరతాళధ్వనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థినులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్‌తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థినులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ గారు సంస్థ కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. నాదీ× ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో గ్రామీణ యువతకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని, శిక్షణతో పాటు భోజన, వసతి (హాస్టల్) సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు.

సంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం మంది స్వయం ఉపాధి లేదా ఉపాధి అవకాశాలు పొందుతూ జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు.ఈ విషయాలను తెలుసుకున్న శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు సంస్థ సేవలను ప్రశంసిస్తూ, గ్రామీణ యువత అభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ గారిని అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. “ఆడపిల్ల అభల కాదు...

ఆది పరాశక్తి” అని కొనియాడుతూ, ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా ప్రశ్నించాలని, తమ హక్కుల కోసం నిలబడాలని సూచించారు.శిక్షణార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను మధ్యలో వదిలేయకుండా నిరంతరం సాధన చేస్తూ స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ, ఆమె నాయకత్వం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

మహిళలు తమ ప్రతిభను నమ్ముకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శిక్షణార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ నాయక్, సంస్థ కో-ఆర్డినేటర్లు శివశంకర్, నర్సింలు, జేఆర్‌పీ లక్ష్మీప్రియ, దుర్గ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి..

విద్యతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చు...

గాండ్ల సంఘం ప్రతిభా పురస్కార కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 14 నేటి శుభోదయ :విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.గాండ్ల పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి,ఇంటర్,డిగ్రీ,పీజీ విద్యార్థులకు ప్రతిభ అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఐక్యమత్యానికి ప్రతీక గాండ్ల సంఘమని కొనియాడారు.విద్యతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందన్నారు.ఏదైనా దొంగలించబడుతుంది,కానీ విద్యను ఎవరు దొంగిలించే ప్రసక్తే లేదన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయని,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని చెప్పిందన్నారు.అయితే స్థల ప్రభావంతో ఇందూరులో ఇబ్బందులు ఎదురయ్యాయని,దీంతో తాను సీఎం దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం....ధన్పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా వంద మంది పేద విద్యార్థులకు విద్యను అందజేస్తున్నామన్నారు.అలాగే గాండ్ల సంఘం పేద విద్యార్థులకు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్,కార్పొరేటర్లు ప్రసన్న సత్యపాల్,జ్యోతి మురళి,బంటు ప్రీతి ప్రవీణ్,ఎర్రం సుధీర్,మనోహర్,బీజేపీ నాయకులు గిరిబాబు,నూనె వేణు,గాండ్ల పట్టణ సంఘం అధ్యక్షుడు నాగరాజు,కార్యదర్శి మోహన్,రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు శిక్షణ శిబిరం ఆదివారం జరిగింది. హైదరాబాదులోని గాంధీభవంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లను కాంగ్రెస్ నాయకులు, మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణా రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతం, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.శిక్షణ శిబిరంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘంలో చిన్నారులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న పాలాస గిరికృష్ణ ప్రకాష్, భాస్కరాచారి తదితరులు

మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహించాలి - హైకోర్టు న్యాయవాది పొలాస గిరికృష్ణ

సికింద్రాబాద్, జూన్ 11 (నేటి శుభోదయం) : విశ్వకర్మ సంఘం ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సంఘ ముఖ్య సలహాదారుడు, హైకోర్టు న్యాయవాది పొలాస గిరికృష్ణ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో దాదాపు 300 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... విద్యను అమ్ముకుంటున్న ఈ కాలంలో విద్యాభ్యాసం చేయాలనే కోరిక ఉన్న పేదలకు సహాయంగా ఉచిత పుస్తకాలను పంపిణీ చేయడమనేది అభినందనీయమన్నారు. ఇలా పుస్తకాలను స్వీకరించిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, చదివే దానికంటే రాసేది ఎక్కువ గుర్తుంటుందని అందువల పుస్తకాన్ని వృథా చేయకుండా ప్రతి పేజిని పూర్తిగా రాయలని అలా రాసిన పుస్తకాన్ని వచ్చే సంవత్సరం ఇక్కడ ఇస్తే వారికి మంచి బహుమానం ఉంటుందన్నారు. సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్ మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా వారిని చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇలా ఉచిత నోటు పుస్తకాలను అందిస్తున్నామని. ఈ సంవత్సరం సంఘం. తరమన 1500 పుస్తకాలను అందిస్తుండగా, డైనమిక్ ఇండస్ట్రీస్ అదినేత తన భార్య జ్ఞాపకార్థం మరో 1500 పుస్తకాలను అందిస్తున్నందుకు సంఘ గౌరవ సలహాదారు అయిన సూర్యరాజ్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సంఘ ముఖ్య సలహాదారులు. హైకోర్టు న్యాయవాది రాగి విక్రమ్. బుద్దారం సుదాకర్. కోశాదికారి బోనాల శ్రీనివాస్, ధర్మకాంట చైర్మన్ మనోహరాబాద్ శివ కుమార్. బొరంపేట నిరాచారి, మాజ అధ్యక్షులు దుబ్బార కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద వాల్గోట్‌లో ముమ్మర వాహన తనిఖీలు

- వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

సిరికొండ ఎస్సై రామకృష్ణ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 14:మండల పరిధిలోని పెద్ద వాల్గోట్ గిర్ని చౌరస్తా వద్ద సిరికొండ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, వాహనదారులు ప్రయాణాల్లో స్వయం నియంత్రణ పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇళ్లకు చేరాలనే ఉద్దేశంతోనే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) గుర్తింపు పొందిన హెల్మెట్ ధరించాలి. ఫోర్ వీలర్ ప్రయాణీకులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ (ఐఎ), వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు , ఇన్సూరెన్స్ మరియు కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలి. వయసు నిండని మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటాము. యువత ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదు. ముఖ్యంగా మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. రహదారులపై నిర్ణీత వేగ పరిమితిని దాటవద్దు. మలుపులు, జంక్షన్ల వద్ద అజాగ్రత్తగా ఓవర్‌టేక్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రయాణంలో మొబైల్ ఫోన్లు మాట్లాడటం పూర్తిగా నిషిద్ధం.ఈ ముమ్మర తనిఖీ కార్యక్రమాల్లో పోలీస్ కానిస్టేబుళ్లు రాకేశ్, సుధకర్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలందరూ పోలీసుల తనిఖీలకు సహకరించి, సురక్షిత ప్రయాణానికి బాధ్యత వహించాలని ఎస్సై కోరారు.


ముఖ్యమంత్రి పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరం

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

ఆదరాభిమానాలు చూపి శుభాకాంక్షలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

- ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ప్రజా పక్షాన పోరాటాలు కొనసాగిస్తా

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్, కొత్తగూడెం, నేటి శుభోదయ::: జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన లేఖ, పుష్పగుచ్ఛం అందుకోవడం సంతోషకరమని, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కూనంనేని సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖతో పాటు పుష్పగుచ్ఛాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు పంపారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చూపిన గౌరవానికి, ఆదరానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా తనపై ఆదరాభిమానాలు చూపిస్తూ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ప్రత్యక్షంగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు అందించిన పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సేవలో నిరంతరం ఉంటూ ప్రజా పక్షాన పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఫైర్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 14 నేటి శుభోదయ :ప్రజల భద్రత లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు,అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా ప్రయాణికులకు అగ్నిమాపక భద్రత పై (ఫైర్ సేఫ్టీ)అవగాహన కల్పించేందుకు నందిపేట బస్టాండ్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ....ఇంట్లో గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా వాడే విధానం,గ్యాస్ లీకైనప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు,అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా వ్యవహరించి ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించాలో ప్రజలకు వివరించారు.మహిళలు,ప్రయాణికులు పాల్గొని భద్రతా చర్యల గురించి తెలుసుకున్నారు.

సమ్మర్ క్యాంపు క్రికెట్ శిక్షణ నిర్వహణ భేష్

- క్రికెట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను

సత్కరించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ :::క్రికెట్ విభాగంలో సమ్మర్ క్యాంప్ శిక్షణ శిబిరం సక్సెస్ ఫుల్ గా జరిగిన నేపథ్యంలో సీనియర్ క్రికెట్ కోచ్ ఆర్గనైజర్ మహమ్మద్ మతిన్ సేవలు భేష్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం ముగిసిన సమ్మర్ క్యాంపు క్రికెట్ శిక్షణ శిబిరం లో చిన్నారులకు ధ్రువపత్రం అందజేత కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ తుమ్మల యుగంధర్ మతీన్ సేవలను కొనియాడారు. ఈసందర్భంగా సర్టిఫికెట్ ప్రాధానోత్సవం అనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో మతీన్ ను డాక్టర్ తుమ్మల యుగంధర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ అనేక మంది చిన్నారులను బెస్ట్ క్రికెట్ ప్లేయర్ గా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేయాలని ఆయన కోరారు.

పారిశుద్ధ్య కార్మికుడు శేషు అకాల మరణం అత్యంత బాధాకరం

- ప్రజా సేవలో అలసట లేకుండా పనిచేసిన వ్యక్తి శేషు

- బాధిత కార్మిక కుటుంబానికి సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పారిశుద్ధ్య కార్మికుడు గూడూరు శేషు అకాల మరణం అత్యంత బాధాకరమని, సమాజ ఆరోగ్య రక్షణ కోసం శ్రమించే కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, మున్సిపల్ అధికారులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ అన్నారు.

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య రిక్షా కార్మికుడిగా పనిచేస్తున్న 56వ డివిజన్ గాజులరాజం బస్తీకి చెందిన గూడూరు శేషు (46) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, మూడ్ గణేష్ లు అక్కడికి చేరుకుని నాగయ్య భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

నాగయ్య మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా ఎంతో నిబద్ధతతో, అలసట లేకుండా ప్రజా సేవలో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. నాగయ్య మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగయ్య అకాల మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని, తక్షణమే ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం స్పందించి బాధిత కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, పార్టీ పరంగా, మున్సిపాలిటీ పరంగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

నివాళులర్పించినవారిలో సిపిఐ పట్టణ నాయకులు మొహమ్మద్ యూసుఫ్, గడ్డం సతీష్ కుమార్, ప్రభాకర్, కార్పొరేటర్ గడ్డం శాంతిప్రియ తదితరులు వున్నారు.

విశ్వకర్మ సంఘంలో చిన్నారులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న పొలాస గిరికృష్ణ ప్రకాష్, భాస్కరాచారి తదితరులు

మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహించాలి - హైకోర్టు న్యాయవాది పొలాస గిరికృష్ణ



సికింద్రాబాద్ : విశ్వకర్మ సంఘం ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సంఘ ముఖ్య సలహాదారుడు, హైకోర్టు న్యాయవాది పొలాస గిరికృష్ణ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో దాదాపు 300 మంది విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... విద్యను అమ్ముకుంటున్న ఈ కాలంలో విద్యాభ్యాసం చేయాలనే కోరిక ఉన్న పేదలకు సహాయంగా ఉచిత పుస్తకాలను పంపిణీ చేయడమనేది అభినందనీయమన్నారు. ఇలా పుస్తకాలను స్వీకరించిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, చదివే దానికంటే రాసేది ఎక్కువ గుర్తుంటుందని అందువల పుస్తకాన్ని వృథా చేయకుండా ప్రతి పేజిని పూర్తిగా రాయలని అలా రాసిన పుస్తకాన్ని వచ్చే సంవత్సరం ఇక్కడ ఇస్తే వారికి మంచి బహుమానం ఉంటుందన్నారు. సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్ మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా వారిని చదువుపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఇలా ఉచిత నోటు పుస్తకాలను అందిస్తున్నామని. ఈ సంవత్సరం సంఘం. తరమన 1500 పుస్తకాలను అందిస్తుండగా, డైనమిక్ ఇండస్ట్రీస్ అదినేత తన భార్య జ్ఞాపకార్థం మరో 1500 పుస్తకాలను అందిస్తున్నందుకు సంఘ గౌరవ సలహదారు అయిన సూర్యరాజ్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సంఘ ముఖ్య సలహాదారులు. హైకోర్టు న్యాయవాది రాగి విక్రమ్. బుద్దారం సుదాకర్. కోశాదికారి బోనాల శ్రీనివాస్, ధర్మకాంట చైర్మన్ మనోహరాబాద్ శివ కుమార్. బొరంపేట నిరాచారి, మాజీ అధ్యక్షులు దుబ్బాక కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలి

సయ్యద్ షా మహమ్మద్ హుస్సేన్



వికారాబాద్ 14జూన్ నేటి శుభోదయ :పరిగి నియోజకవర్గ పరిధిలో అధికార పార్టీ నాయకుల అండతో అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనివల్ల సహజ వనరుల దోపిడీ తీవ్ర స్థాయికి చేరుకుందని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల కళ్లముందే ఈ అక్రమ వ్యవహారాలు జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు.పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అనుమతి లేకుండా ఇసుక ఫిల్టర్ యూనిట్లు నడుస్తున్నాయని, ముఖ్యంగా కుల్కచర్ల మండలంలో దాదాపు 26 వరకు యూనిట్లు పనిచేస్తున్నాయనే సమాచారం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. స్థానికంగా పెద్ద ఎత్తున మట్టిని తవ్వి యంత్రాల ద్వారా ఫిల్టర్ చేసి ఇసుకగా మార్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.ఈ అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం జరుగుతుండటమే కాకుండా, భూగర్భ జలాల మట్టాలు పడిపోవడం, వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడం, గ్రామీణ రహదారులు దెబ్బతినడం, దుమ్ము కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడటం వంటి తీవ్ర ప్రభావాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు చట్టవ్యతిరేక వ్యవస్థలు బలపడుతున్నాయన్నారు.ఇసుక ఫిల్టర్ యూనిట్ల నిర్వహణలో కొందరు ప్రభావశీల వ్యక్తులు, రాజకీయ నాయకులు లేదా వారి అనుచరుల ప్రమేయంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ట్రాక్టర్ యజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేసే అనధికార వ్యవస్థలు నడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని చెప్పారు. ఈ ఆరోపణలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ, రెవెన్యూ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, యాంటీ కరప్షన్ బ్యూరో, పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోరారు. అవసరమైతే డ్రోన్ సర్వేలు, ఫీల్డ్ తనిఖీలు, రికార్డుల పరిశీలన, ఆర్థిక లావాదేవీల తనిఖీల ద్వారా నిజాలను వెలికితీయాలని అన్నారు.సహజ సంపదను దోచుకునే ఏ వ్యవస్థ అయినా, దాని వెనుక ఎంతటి ప్రభావశీలులు ఉన్నా చట్టం ముందు అందరూ సమానమేనని, ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ ఆదాయ సంరక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేని డిమాండ్ చేశారు.



2001-2002 పదవ తరగతి బ్యాచ్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘన విజయం



ఖమ్మం, కామంచికల్, నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్ పి హెచ్ ఎస్), కామంచికల్‌లో 2001–2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 24 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు (హెచ్ఎం), జి. రామమూర్తి, ఎం. అనంతరాములు, ఎం.డి. ఉమర్ , టి. వీరయ్య , ఎం.డి. షమీమ్ తలత్, టి. బుచ్చిబాబు, పి. ప్రసూన, ఎం. రోహిణి, వై. ప్రేమలత , ఎ. రమాదేవి లను పూలతో ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల ముఖాముఖి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా 2001–2002 బ్యాచ్ నుండి పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన బొడా రమేష్ ప్రస్తుతం వరంగల్‌లో ఐటీ సీఐగా విధులు నిర్వహిస్తున్నారని, అలాగే యాట, రంగారావు, మలోత్ రమేష్, భూక్య ఉపేందర్ పోలీసు శాఖలో,మేకల సైదులు ఆర్మీ డిపార్ట్‌మెంట్ లో,భూక్యా వీరన్న బిహెచ్ ఈ ఎల్ ఢిల్లీలో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాగి సత్యనారాయణ, అంబేద్కర్, పుల్లారావు, కొప్పెర సత్యనారాయణ, నామాల నాగరాజు, షేక్ జానీ తదితరులు ప్రైవేట్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి బ్యాచ్‌కు మంచి గుర్తింపు తీసుకు వచ్చారని, మగవారికేమి తక్కువ మేము కావంటూ,ఆడపిల్లలు స్వంత వ్యాపారంలో ఎదిగిన వారిలో కల్యాణి,పద్మజ,జ్యోతి,విప్రో లో సుజాత,కొందరు వ్యవసాయ రంగంలో ఎదిగిన వారు కూడా ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని పూర్తిగా 2001–2002 బ్యాచ్ విద్యార్థులు, విద్యార్థినులే స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని నిర్వహించడం విశేషం. వివిధ జిల్లాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థినులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.మధ్యాహ్న భోజనానంతరం ఉపాధ్యాయుల సన్మానం, మాటామంతీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం టీ బ్రేక్ తర్వాత అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాల రోజుల సరదా జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా గడిపారు. తదనంతరం వినోద కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం కార్యక్రమాన్ని ముగించారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ అందరి హృదయాలలో చిరస్మరణీయ జ్ఞాపకంగా నిలిచింది.

12 వ అంతర్జాతీయ యోగా డేను ఘనంగా జరుపుకోవాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 14 నేటి శుభోదయ :ఆదివారం నిజామాబాదు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జూన్ 21 న 12 వ అంతర్జాతీయ యోగ దినోస్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది అని జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ జె.గంగాదాస్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం కలదు కావున జిల్లాలోని అన్ని యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అందరూ కలిసి సోమవారం ఉదయం 7గం. యోగ వాక్ పాలిటెక్నిక్ గ్రౌండ్ నుండి పాత కలెక్టర్ గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్నట్లు,ఈ వాక్ లో పట్టణంలోని ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో న్యాక్ జిల్లా కో ఆర్డినేటర్ రమేష్,జిల్లా యోగ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాంచందర్,అధ్యక్షులు యోగ ప్రభాకర్,ప్రతినిధులు సిద్ది రాములు,వేదమిత్ర,సంగీత,బాలశేఖర్,బుచ్చన్న,గంగాధర్,యోగ గురువులు,యోగ వైద్యుడు డాక్టర్ తిరుపతి,ఆయుష్ ఫార్మా సిస్ట్ లు న్యాపనంది పురుషోత్తం,ఉమప్రసాద్,స్టాఫ్ రమేష్,భిక్షపతి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయ వంతం : డాక్టర్ రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్), ఖమ్మంలో హెల్పింగ్ హీరోస్ చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ "రక్తదానం ప్రాణదానంతో సమానం" అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు రక్తదాతలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటిస్తూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేసిన దాతలకు పండ్లు, సర్టిఫికెట్లను అందజేశారు.హెల్పింగ్ హీరోస్ చారిటీ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ అవసరమైన వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెం డెంట్ ఇన్చార్జి డాక్టర్ కిరణ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, హెల్పింగ్ హీరోస్ చారిటీ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తాపీ మేస్త్రిల రేట్ల పెంపు కోసం యాప్రాల్‌లో రిలే నిరాహార దీక్ష



నేరెడ్ మెట్ , జూన్ 14: తాపీ మేస్త్రిలు, కాంట్రాక్టర్ల శ్రమకు తగిన ప్రతిఫలం లభించడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో యాప్రాల్‌లో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం దృష్ట్యా తాపీ మేస్త్రిలు మరియు కాంట్రాక్టర్ల పనికి అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి శ్రమకు సరైన గౌరవం, పారితోషికం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాపీ మేస్త్రిల రేట్లు పెంచే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు తాపీ మేస్త్రిలు, కాంట్రాక్టర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. తాపీ మేస్త్రిల ఐక్యతతో తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై వెంకటేష్, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ సింగ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అమరావతి బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య అల్వాల్ ఏఐటియుసి అధ్యక్షులు నరేంద్ర చారి సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య,యాప్రాల్ తాపీ మేస్త్రి ల సంఘం అధ్యక్షుడు ఎస్ శాంసన్,ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ,కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరులను డి ఎన్ టి లోచేర్చినందుకు

సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:శేర్లింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో ఆదివారం రోజున వడ్డెరులను విముక్త జాతులు (డి ఎన్ టి) లో చేర్చినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. వడ్డెర్లను డి ఎన్ టి లో చేర్చడానికి ఎంతో కృషి చేసిన మరియు ముఖ్యమంత్రి ని అదేవిధంగా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ని ఎన్నోసార్లు కలిసి వారిని ఒప్పించి వడ్డెరలను డి ఎన్ టి లో చేర్చడానికి ముఖ్య పాత్ర వహించిన తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.సన్మాన అనంతరం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మా వడ్డెరులను డిఎన్టి నుండి తొలగించి వడ్డెరలకు ద్రోహం చేసిందని, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తిరిగి వడ్డెరులను డి ఎన్ టి లో చేర్చడం వడ్డెర జాతికి చేసిన గొప్ప న్యాయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర లక్ష్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జెరిపేటి సత్యనారాయణ రాజు , వడ్డెర సంఘం గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య , గన్ను దెబ్బ రాష్ట్ర ముఖ్య సలహాదారు డా. ఓర్సు కృష్ణయ్య , రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు లక్ష్మీనారాయణ , మక్కల పెంటేష్ , దండగల రాములు , గోగుల శ్రీశైలం , గోగుల సతీష్ కుమార్ , ఈశ్వరయ్య , రాజు, దండపుల నాగరాజు , మల్లేష్ , కిరణ్ , మారి , రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం

: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ..



మియాపూర్ నేటి శుభోదయ .. :మియాపూర్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనియాడిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం నాడు ఆర్ వి అవనీంద్ర గేటెడ్ కమ్యూనిటీ లొ 18వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో ఎమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధీ ప్రారంభించారు .ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల ఆరోగ్య పరిక్షలు ఈసీజీ, 2డి ఎకో క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్ మెడి కవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని కొనియాడారు .ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రయాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లొ నిత్యావసర వస్తువులు, స్ప్రెన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ , ఫౌండేషన్ సభ్యులు వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి , శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నాపెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, శ్రీనివాస్, ప్రసాద్, ఆర్ వి అవనీంద్ర అసోసియేషన్ సభ్యులు సంపత్ , పి వి చంద్ర శేఖర్, శ్రీ బాలాజీ నారాయణ , నవీన్ కుమార్, డి. శివ కోటేశ్వర రావు, ఏం. పార్థసారథి, తదితర సభ్యులు పాల్గొన్నారు, లాగార్డేనియా అపార్ట్మెంట్ సభ్యులు ప్రసాద్, ప్రవీణ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు,పెద్ద సంఖ్య లొ మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 286 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ , చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందుబాటులో ఉంటారు అని తెలిపారు.



విద్యార్థులకు, పాఠశాలల యాజమాన్యాలకు

శుభాకాంక్షలు - త్రిమూర్తులు పొన్నాడ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : నేటి నుండి ప్రారంభం కానున్న 2026-27 విద్యా సంవత్సరానికి అన్ని పాఠశాలల యాజమాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి లయన్ డా. పొన్నాడ త్రిమూర్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి నూతన ఆశయాలు, లక్ష్యాలు, అవకాశాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామనీ పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలకు, ప్రతి విద్యార్థికి విజయవంతంగా, ఫలవంతంగా ఉండాలని ఆశిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

రేగళ్ల వెంకటలక్ష్మికి ఘనంగా నివాళులు

నివాళులర్పించిన బోనకల్ మాజీ జడ్పీటీసీ బానోతు కొండ



రాథోడ్, బోనకల్, జూన్ 14 ::మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగి రేగళ్ల నాగేశ్వరరావు సతీమణి రేగళ్ల వెంకటలక్ష్మి (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ వారి స్వగృహానికి వెళ్లి వెంకటలక్ష్మి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలు వెంకటలక్ష్మికి, భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరీదు శేషు, బిఆర్ఎస్ నాయకులు తేళ్లూరి రమేష్, మల్లెల వేలాద్రి, రేగళ్ల వీరయ్య తదితరులు ఉన్నారు.

ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా స్వర్ణ శిరీష



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా స్వర్ణ నరేందర్ సతీమణి స్వర్ణ శిరీష నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గతంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందించిన స్వర్ణ నరేందర్ స్థానంలో ఆయన సతీమణి స్వర్ణ శిరీషకు బాధ్యతలు అప్పగించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా స్వర్ణ శిరీష మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తోందని, తన నియామకం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కార్యకర్తల సమన్వయానికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ నియామకాన్ని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మేధాన్స్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్, ఫుడ్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్స్ విన్నర్ లకు నగదు బహుమతి ట్రోఫీ అందజేత


- ముఖ్యఅతిథిలుగా జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఖమ్మం సెక్రటరీ మోత్కూరి నాగేశ్వరావు , జాయింట్ సెక్రెటరీ గంగి శెట్టి వెంకటేశ్వర్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మేధాన్స్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ వారి మొదటి వార్షికోత్సవము సందర్భంగా ఉమ్మడి ఖమ్మం - నల్గొండ జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ ను నిర్వహించారు . ఈ టోర్నమెంట్ పోటీలకు పురుషులు సింగిల్స్ - 64 , డబుల్స్ - 32 , సీనియర్ సిటిజన్స్ డబుల్స్ - 16 టోర్నమెంట్లు పోటీలను నిర్వహించగా సింగిల్స్ మొదటి బహుమతి కే శ్రీకృష్ణ దానవాయిగూడెం ఖమ్మం , సింగిల్స్ రన్నర్ బి శ్యాము పంపింగ్ వెల్ రోడ్డు , డబుల్స్ మొదటి బహుమతి కే శ్రీకృష్ణ దానవాయిగూడెం ఖమ్మం - సంజీవరెడ్డి కొత్తగూడెం , డబుల్స్ లో రన్నర్స్ గా పి రాంబాబు - బి శ్యామ్ ఖమ్మం , డబుల్స్ లో తృతీయ బహుమతి బి ద్వారక - పి నగేష్ ఖమ్మం , అలాగే డబుల్స్ సీనియర్ సిటిజన్స్ నుండి (60సం॥లు పై బడిన వారు) మొదటి బహుమతి మీనా రెడ్డి , రాజ్ కుమార్ ఖమ్మం , సీనియర్ సిటిజన్స్ డబుల్స్ లో రన్నర్స్ గా సి ఎస్ ఆర్ మూర్తి , శ్రీహరి (రిటైర్డ్ ఎల్ఐసి ఖమ్మం) వచ్చిన ముఖ్య అతిథిలు గెలుపొందిన మొదటి , ద్వితీయ , తృతీయ విజేతలకు జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఖమ్మం సెక్రటరీ మోత్కూరి నాగేశ్వరావు , జాయింట్ సెక్రెటరీ గంగి శెట్టి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా నగదు బహుమతి, ట్రోఫీని అందజేశారని నిర్వాహకులు కూచిపూడి శ్రీనివాస్ రావు , కూచిపూడి ఉదయ్ కిరణ్ తెలిపారు . ఈ టోర్నమెంట్లు కు న్యాయనిర్ణేతగా సీనియర్ కోచ్ కే.సంజయ్ వ్యవహరించారు . సీనియర్ క్రీడాకారుడు జి గోవింద్ కూడా ఉన్నారు . తెలంగాణ రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ , ఖమ్మం జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ , ఫ్రెండ్స్ క్యారమ్స్ అసోసియేషన్ ఖమ్మం , జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ ఖమ్మం , టిజి గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఖమ్మం , ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం వారికీ, మేధాన్స్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్, ఫుడ్ జోన్ కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు . ఇలాగే ముందు ముందు వారి సహాయ సహకారాలు మరింతగా అందించాలని కోరారు . ఆసక్తి ఉన్న అన్ని వయసుల వారికి తక్కువ ఖర్చుతో కోచింగ్ ఇవ్వబడునని పేర్కొన్నారు .

గట్టుఇప్పలపల్లి, బొమ్మరాజుపల్లి రోడ్డుకు మరమ్మతులు సర్పంచ్

-గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అనిత విజయ్



నేటిశుభోదయ:తలకొండపల్లి:తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి నుంచి ఊరుకొండ మండలం బొమ్మరాజు పల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా కంకర తేలి గుంతల మయం కావడంతో సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ రోడ్డుపై మొరాన్ని పోయించారు.వర్షాలకు రోడ్డుపై కంకర తేలి,భారీ గుంతలు పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.దీంతో గ్రామ ప్రజలు వాహనదారుల విజ్ఞప్తి మేరకు ఆదివారం రోడ్డుపై (మొర్రం)మట్టి పోయించారు.కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రమాదాలు జరుగకుండా తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ప్రధాని రహదారి పై ఉన్న పాత మట్టి గోడలను కూల్చి పరిశుభ్రంగా చేయడం జరిగింది.ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల,తండా ప్రజలు,నాయకులు, సర్పంచి గారిని పాలకవర్గ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత, విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గా కడవెండి

ఖమ్మం, నేటి శుభోదయ :::వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గా కడవెండి శ్రీనివాస్ మా (కొదుమూరి ప్రమీలా జగన్నాధం)స్వగృహం న కేగిన శుభ సందర్భంలో కష్టాల్లో ఉన్నప్పుడు, చేతిలో చిల్లిగవ్వ లేనప్పుడు లేదా ఏం చేయాలో తోచనప్పుడు కొందరు దేవదూతల్లా మన జీవితాల్లోకి వస్తుంటారు. అలాంటి ఒక గొప్ప వ్యక్తి గురించి నాలుగు మంచి మాటలు --- నిజమైన ఆపద్బాంధవుడు మాటలతో సరిపెట్టకుండా, చేతల్లో సాయం చూపిస్తూ విపత్కర పరిస్థితుల్లో కొండంత అండగా నిలిచే వ్యక్తి ఆయన. - నిస్వార్థ గుణం తాను చేసే సాయం వెనుక ఎలాంటి లాభాన్ని ఆశించకుండా, ఎదుటివారి కష్టాన్ని తన కష్టంగా భావించే గుణం ఆయనది. - నమ్మకానికి నిలువుటద్దం నేనున్నాను" అనే ఆయన ఒక్క మాట చుట్టూ ఉన్న చీకట్లను తరిమేసి, ఎంతోమంది గుండెల్లో కొత్త ఆశలను, ధైర్యాన్ని నింపుతుంది. మానవత్వానికి నిదర్శనంసమాజంలో మానవత్వం మంటగలిసిపోతోందనుకునే రోజుల్లో, తన దయాగుణంతో తనే ఒక ఉదాహరణగా నిలుస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నారు.ఇలాంటి వ్యక్తులు ఉండటం వల్లే ఈ లోకం ఇంకా ఇంత అందంగా ఉంది. - కడవెండి శ్రీనివాసు ని చిరుశాలవాతో సత్కారం నాతో పాట ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ జోన్ చైర్మన్ తేలుకుంట్ల ధనంజయ ఇరువురం కలిసి సత్కరించారు.

నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకు వైరా నియోజకవర్గ మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదివారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం మేరకు సింగరేణి (కారేపల్లి) మండల అధ్యక్షులుగా తోటకూరి రాంబాబును, ఏన్కూరు మండల అధ్యక్షులుగా స్వర్ణ శిరీషను, కొణిజర్ల మండల అధ్యక్షులుగా చోళ్ళ నాగేశ్వరరావును, వైరా మండల అధ్యక్షులుగా శీలం చంద్రశేఖర్ రెడ్డిని, వైరా పట్టణ అధ్యక్షులుగా వీరంశెట్టి సీతారాములును నియమించినట్లు ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.నూతనంగా నియమించబడిన మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా గత పది సంవత్సరాలుగా పార్టీ కొరకు కష్టపడి పని చేసిన మండల,పట్టణ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.15 న ఉదయం 11.00 గంటలకు వైరా పట్టణంలోని కమ్మ వారి కల్యాణ మండపం నందు నూతనంగా నియమించబడిన మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు హాజరగుదురు. అనంతరం సమగ్ర ఓటర్ జాబితా సవరణపై వైరా నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన శిక్షణా కార్యక్రమం, ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి లోకేశ్ యాదవ్ హాజరగుదురు. కావున ఈ కార్యక్రమమును జయప్రదం చేయగలరు అని తెలిపారు.

మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు

మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 14: షాద్నగర్ నియోజకవర్గం లో పరిధిలో కొత్తూరు మండలంలోని మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండా,పలు వీధులలో సుమారు 150 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధులలో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు.రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోకుల రాజు,దయ్యాల శ్రీను,కే శ్రీనివాస్,ఎం చందర్ నాయక్,జి కిష్టయ్య,బుచ్చయ్య,అంజయ్య, పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

అమెరికా లోని చార్లెట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహణ

ప్రత్యేక ఆహ్వానితులు గా పాల్గొన్న కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి - గ్లోబల్ తెలంగాణ అధ్వర్యం లో ఘన సత్కారం




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: అమెరికాలోని చార్లెట్ నగరం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర సాధన చరిత్రను గుర్తు చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం లో తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్మారెడ్డి సత్తిరెడ్డి కుమారుడు యువ కాంగ్రెస్ నేత ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ ప్రతినిధులు యల్మారెడ్డి నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి తెలంగాణ ఉద్యమానికి, ప్రవాస తెలంగాణ సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాట్లాడిన నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం అనేది లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల త్యాగాలు, అమరవీరుల బలిదానాల ఫలితమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు సాగిన ఉద్యమంలో ఎన్నో కుటుంబాలు కన్నీరు మున్నీరయ్యాయని, ఇక బలిదానాలు వద్దనే భావనతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సోనియా గాంధీకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఆంధ్రాలో అధికారం కోల్పోతామని తెలిసికూడా నాకు అధికారం ముఖ్యం కాదు తెలంగాణ ఆత్మ గౌరవమే ముఖ్యమని ఆలోచించి తెలంగాణకు స్వేచ్ఛ స్వతంత్ర ఇవ్వాలని ఆలోచించి ఆరోజు యు పి ఐ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఏర్పాటు చేస్తే 2014 నుండి 2023 నవంబర్ వరకు తెలంగాణ ప్రజల ఆశయాలను నియంతృత్వ పోకడలతో తెలంగాణలో పాక్షిక విధ్వంసాన్ని సృష్టించారు ఆనాటి పరిపాలకులు. 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2014 ముందు తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబాలను వాళ్ళు గుర్తించింది లేదు 2023 మా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాట తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించి తెలంగాణ ప్రజల్లో వారికి ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరిచినారు. తెలంగాణలో అమరవీరులలో ఫస్ట్ గుర్తుకొచ్చే పేరు మారోజు శ్రీకాంత్ చారి కానీ ఇంతవరకు ఆమె పేరు కూడా ఎత్తని గత పాలకులు ప్రజాపాలన ఏర్పడ్డ తర్వాత అమరవీరులకు మొదటి స్థానం కల్పించాలని ఉద్దేశం తో శ్రీకాంతాచారి తల్లికి ప్రభుత్వంలో ప్రత్యేకమైన స్థానం ఏర్పాటుచేసి అమరవీరులపై చిత్తశుద్ధిని సాటుకున్నారు. తెలంగాణలో సాయుధ పోరాటంలో పాల్గొన్న వ్యక్తులలో మొదటగా గుర్తుకొచ్చేది సాకలి ఐలమ్మ అలాంటి సాకలి ఐలమ్మ మనవరాలు కూడా తెలంగాణలో ప్రజాపాలన ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని అమరవీరుల ఆశయాల దిశగా ప్రజా పాలన ప్రభుత్వం పయనిస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ మూలాలను మరవకుండా తెలుగు భాష, తెలంగాణ సంస్కృతి, బతుకమ్మ, బోనాలు వంటి సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేస్తుండటం గర్వకారణమని తెలిపారు. ఒకప్పుడు రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం నేడు ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ గుర్తింపుగా మారిందని పేర్కొన్నారు.అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక సేవల రూపంలో విశేషంగా తోడ్పడుతున్నారని చెప్పారు. ప్రపంచం నలుమూలలా తెలంగాణ ప్రతిభ చాటుతున్న యువత రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారని కొనియాడారు.తెలంగాణ అంటే కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆ స్ఫూర్తిని విదేశాల్లోనూ నిలబెట్టుకుంటూ తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పడం ప్రతి ప్రవాస తెలంగాణవాసి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రవాస తెలంగాణ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ఎన్నారైలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. విదేశీ గడ్డపై తెలంగాణ జెండా రెపరెపలాడుతుండటం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి, కల్వల విశ్వేశ్వర్ రెడ్డి, శ్రీకర్, రవీందర్ రెడ్డి, మన్మోహన్, స్నేహిత్, అద్విత్, తదితరులు పాల్గొన్నారు.



కరెంటు స్తంభాలపై వేలాడుతున్న ఇంటర్నెట్ తదితర కేబుళ్లు

ప్రమాదకరంగా మారుతున్నా..పట్టించుకోని వైనం విద్యుత్ శాఖ పదేపదే హెచ్చరిస్తున్న మారని వైనం షాద్ నగర్ పట్టణంలో కేబుల్ వైర్లు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు. సకాలంలో చేరుకున్న విద్యుత్ అధికారులు - ఫైర్ ఇంజన్లు నిబంధన విధంగా ఏర్పడుతున్న సమస్యలపై మున్సిపల్, విద్యుత్ శాఖలు స్పందించాలి.. అధికారులు సైతం ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో కేబుళ్లు విపరీతంగా ఏర్పాటు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 14:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో రాత్రి విద్యుత్ స్తంభాలకు మంటలు అంటుకున్నాయి. విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన నెట్ కేబుల్స్ జంక్షన్ బాక్స్ లో మంటలు చిలరేగి స్తంభానికి మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. వెంటనే సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు మంటను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బందిని సంప్రదించారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు భారీ ప్రమాదం సంభవించకుండా సకాలంలో పట్టణ ఏఈ వినోద్ తదితర సిబ్బంది స్పందించారు. ఇదిలా ఉండగా షాద్ నగర్ లో విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేస్తున్న కేబుల్ టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ వైర్లు పలు ప్రాంతాలలో ప్రమాదకరంగా మారుతున్నాయి. విద్యుత్ స్తంభాలపై కేవలం నాలుగైదు వరుసలతో మాత్రమే కరెంటు తీగలు ఉంటే.. ఆ స్తంభాలపై పదుల వరుసలతో కూడిన కేబుల్ వైర్లు దాదాపు అన్ని ప్రాంతాలలో వేలాడుతూ కనిపిస్తున్నాయి. ఇవి ప్రమాదంగా మారుతుండటంతో షాద్ నగర్ పట్టణ ప్రజలతో పాటు ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులు సైతం తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలి దుమారానికి విద్యుత్ తీగలు తగిలినప్పుడు మెరుపులు వచ్చి అవి కేబుళ్ల మీద పడి..మంటలు వస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు ప్రధాన రహదారుల మీదే జరుగుతుండటంతో వాహనదారులు, పాదచారులు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారు. నగరంలో కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా ప్రైవేటు సంస్థల పరిధిలోనే ఉంది. కేబుల్ టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సర్వీసు ప్రొవైడర్లు ఎవరికీ వారుగా తమకు కంపెనీకి చెందిన పెద్ద ఎత్తున తీగలను విద్యుత్ స్తంభాలకు వేలాడదీస్తూ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవడంతో ఇష్టారాజ్యంగా కేబుళ్లు ఏర్పాటవుతున్నాయి. షాద్ నగర్ పట్టణంలో ఇవి నిత్య కృత్యం అయ్యాయి. ముఖ్యంగా విద్యుత్ శాఖకు చెందిన స్తంభాలపై కేబుళ్లు ఏర్పాటు చేసేందుకు.. ఆ శాఖ నుంచి అనుమతి కూడా తీసుకోవడం లేదు. ఒకవేళ తీసుకున్న అధికారులు వీటిని తోసి పూజ అవకాశాలు లేకపోలేదు. అదే విధంగా మున్సిపల్ శాఖ సైతం ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో కేబుళ్లు విపరీతంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంలో సమన్వయంతో వ్యవహరించాల్సిన ప్రభుత్వ శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

మరమ్మతులకు ఇబ్బందులు...

విద్యుత్ సిబ్బంది స్తంభాలను ఎక్కి మరమ్మతులు చేయాల్సి వచ్చినప్పుడు కుప్పలుతెప్పలుగా ఉంటున్న కేబుల్ తీగలు అడ్డంకిగా మారుతున్నాయి. భారీ క్రేన్లను తెప్పించి కేబుళ్లు తగలకుండా పనులు చేయాల్సి వస్తోందని, అయినా ఆ సమయంలో అవి తమ క్రేన్స్‌కు అడ్డుగా వస్తున్నాయని విద్యుత్ శాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. దీనికితోడు భారీ వాహనాలు వెళ్లినప్పుడు కిందకు వేలాడుతున్న కేబుళ్లు తెగి.. విద్యుత్ వైర్లకు తగిలి..మెరుపులు కూడా వస్తున్నాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే వారు కేబుళ్లు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. వివారాలపై విద్యుత్ అదే విధంగా మున్సివల్ శాఖలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా నెట్ ప్రచారం మాధ్యమాల కేబుల్స్ లను తొలగించాల్సిన అవసరం ఉంది. గతంలో విద్యుత్ శాఖ అధికారులు కేబుల్స్ ను తొలగించే పని పెట్టుకున్నారు శ్యాంసుందర్ రెడ్డి పట్టణ, రూరల్ ఏఈల సహకారంతో కేబుల్స్ ను తొలగించారు అయితే ఇది ముందుకు సాగకపోవడంతో మళ్లీ యధా రాజా తథా ప్రజా అన్నట్టు వ్యవహారం మారింది..

బండోనిగూడ గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భారీ విరాళం

ధ్వజస్తంభం, విగ్రహాల ఏర్పాటుకు రూ.3.50 లక్షల సహాయం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 14: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో నందిగామ మండలం బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి విశేష సహకారం అందించారు. దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు మరియు విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం సుమారు రూ.3.50 లక్షలు వెచ్చించి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ధ్వజస్తంభం, విగ్రహాలు ఏర్పాటు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న గుంటి మల్లన్న స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను, బండ రవి, బండ నర్సిమ, బండ కుమార్, జక్కం శ్రీశైలం, జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన సదస్సు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 14 :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించేందుకు జూన్ 15న (సోమవారం) ఉదయం 10 గంటలకు వెలిజర్ల రైతు వేదికలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రతి గ్రామం నుంచి ముగ్గురు వాలంటీర్లు, సీడ్స్, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ డీలర్లు ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు.అలాగే అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన సదస్సులో నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగం, ఎరువుల బుకింగ్ విధానం, రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరంగా చర్చించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు..

12 ఏళ్ల మోడీ పాలన ప్రజా రంజకపాలన

: పాయం వెంకయ్య



చింతూరు, నేటి శుభోదయ ::: 12 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన ప్రజా రంజక పాలన అయ్యిందని పోలవరం జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య అన్నారు. ఈ 12 ఏళ్లలో అవినీతి రహిత, ఆదర్శ పాలన, అభివృద్ధి దిశలో ప్రపంచంలో ఐదవ స్థానాన్ని భారతదేశం చేరుకొందని పేర్కొన్నారు. దేశ ప్రజల మన్ననలు పొందడం వల్లే ఐదో స్థానానికి చేరుకుందని పేర్కొన్నారు.

గత ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ తదితర ప్రధానుల రికార్డులు అధిగమించారని పేర్కొన్నారు. తొలుత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రహదారి 30 సందర్శించారు.340 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులు నాసిరకంగా ఉన్నాయని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నాణ్యత ప్రమాణాలపై జరుగుతున్న నిర్మాణాల పట్ల కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

అనంతరం బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి బి కామేశ్వరి, చింతూరు మాజీ మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఆదివారం చింతూరులోని లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతిగా నియమించిన ఘనత బిజెపి దే నన్నారు. బిజెపి పార్టీ పోలవరం నిర్వాసితుల కోసం, ఏజెన్సీ అభివృద్ధికి,రోడ్ల,రహదారుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద

హెల్మెట్ వాడకం తప్పనిసరి : ఏసిపి



చింతూరు, నేటి శుభోదయ ::: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాడడం వల్ల 90 శాతం ప్రమాద మరణాలు నివారించవచ్చని చింతూరు ఎ ఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఎర్రం పేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని, అదే వాహనదారులు లైసెన్సు కలిగి, వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. అధిక స్పీడు తో వాహనాన్ని కేసులు పెడతామన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతా శ్రీ ని పాల్గొని ప్రసంగించారు. సీఐ గోపాలకృష్ణ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సేవించడం, అమ్మటం, వ్యాపారం చేసే వారికి సహకరించటం చట్టరీత్యా నేరమని, వ్యాపారం చేసేవారు సంపాదించిన ధనాన్ని, భవనాలను, ఆస్తులను ప్రభుత్వం జప్తు చేస్తుందని పేర్కొన్నారు. ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని,, అలాంటి వారిని డ్రోన్ కెమెరా ద్వారా కనుగొని కేసులు పెడతామన్నారు అపరిచిత, అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామాలకు వస్తే పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు .అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహన్ ని కలిసిన గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్,అశోక్ గౌడ్



నేటిశుభోదయ:తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా ఆమన్గల్ ఎక్సైజ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహన్ ని మర్యాదపూర్వకంగా గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ మరియు కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం కన్వీనర్ ముకురాల అశోక్ గౌడ్ కలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అమన్గల్ ఎక్సైజ్ శాఖ పరిధిలో నేరలను అరికట్టడంలో అపారమైన శ్రమ పట్టుదలతో నేరస్తులను పట్టుకోవడంలో మీ పాత్ర చాలా కీలకమైనది. వివిధ గ్రామాలలో సారాయి, నల్ల బెల్లం పట్టిక,పదార్థాలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు రేణు రెడ్డి, శ్రీధర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,శివకుమార్ గౌడ్, ఏదుల శంకర్, కుమార సేట్,ఇంగి రాజు, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

అతి భయంకరంగా విద్యుత్ లైన్ వ్యవసాయం చేయడానికి భయపడుతున్న రైతు

పలుమార్లు అధికారుల దృష్టిలో తెచ్చిన చూసి చూడనట్టుగా వేవరిస్తున్న వైఖరి.



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయంప్రతినిధి జూన్ 14:వివరాలకు వెళ్తే కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్వేనెంబర్ 498 గల భూమిలో రైతు భూమిలో విద్యుత్ వైర్లు స్తంభాలు లేక క్రిందికి వచ్చాయి. మనిషి నిలబడితే అందే విధంగా విద్యుత్ లైన్ ఏర్పడింది రైతు వ్యవసాయ చేసుకోవడం విద్యుత్ తో చెలగాటం ఆడుతున్నట్టు కనిపిస్తుంది. రైతు మాట్లాడుతూ గత రెండు లేదా మూడు సంవత్సరాల నుంచి విద్యుత్ లైన్ మార్చమని అధికారులతో చెప్పిన చూసి చూడనట్టుగా విద్యుత్ అధికారులు. వర్షాలు వస్తే వ్యవసాయం ఎలా చేయాలని భయాందోళన గురవుతున్న రైతు. గాలి దుమారాలు వస్తే విద్యుత్ తీగలు తెగి మీద పడే అవకాశం ఉందని రైతు ఆరోపిస్తున్నారు కనుక ఇప్పటికైనా స్పందించి వర్షాలు పడక ముందే స్తంభాలు వేస్తే ఎలాంటి ఇబ్బంది లేదని ఆరోపిస్తున్నారు. కనుక విద్యుత్ సంబంధించిన అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించాలని రైతు కోరాడు.

కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం ఎన్నిక

కొత్తూరు మండల ఉప సర్పంచుల ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్,

షాద్నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల ఫోరం సభ్యుడిగా రాములు గౌడ్,



,షాద్ నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి,జూన్ 14:కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పాపిరస్ పోర్ట్ రిసార్ట్లో ఘనంగా నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని ఉప సర్పంచుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం ఎన్నికయ్యారుఫరూక్నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచుల ఫోరం సభ్యుడు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు అనంతరం కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన కమిటీని ప్రకటించారునూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం,ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్,గౌరవ అధ్యక్షుడిగా గోనెల అండాలు రాజు,షాద్నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల ఫోరం సభ్యుడిగా రాములు గౌడ్,ప్రధాన సలహాదారుడిగా మామిడి శాంతన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రమావత్ శంకర్ నాయక్,కోశాధికారిగా ఈటమోని వెంకటమ్మ, ప్రచార కార్యదర్శిగా కేతావత్ స్వప్న రామదాసు,కార్యనిర్వాహక కార్యదర్శిగా హనుమంతు నాయక్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు పలువురు ప్రజాప్రతినిధులు ఉప సర్పంచులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన మండలంలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఉప సర్పంచుల సంక్షేమం అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని మీసాల ఆరోగ్యం హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఉప సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

నందిపేటలో కత్తిపోట్ల కలకలం

యువకుడిపై కత్తి,రాడ్లతో దాడి.నిజామాబాద్ ఆసుపత్రికి క్షతగాత్రుడు

ఐదుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 14 నేటి శుభోదయ :నందిపేట్ మండల కేంద్రంలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది.ఓ యువకుడిపై కొందరు మారణాయుధాలతో విరుచుకుపడిన ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది.నందిపేట్ గ్రామశీ ?రాజ్నగర్కు చెందిన పెయింటర్ షేక్ నయీం (30)పై ఆదివారం ఉదయం కత్తులు,ఇనుప రాడ్లతో మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు.ఈ దారుణంలో బాధితుడి తల,చేతులు,కడుపులో తీవ్ర గాయాలయ్యాయి.రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం అక్కడ అత్యవసర చికిత్స అందుతోంది.బాధితుడి వదిన వసీమ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు..షేక్ తారిఖ్,తాహెర్,సాజిద్,షాహిద్,గాలిబ్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై వినయ్ వెల్లడించారు.పాత కక్షల నేపథ్యంలోనే ప్రతీకారంతో ఈ దాడికి పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.దాడికి దారితీసిన అసలు కారణాలు,ఇతర పూర్తి విషయాలు పోలీసుల లోతైన దర్యాప్తులో తెలియాల్సి ఉంది.నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.



షైజా ఫుడ్ కోర్టు ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల బైపాస్ రోడ్డులోని గల వజ్రా టీవీఎస్ షోరూం పక్కన షాజ ఫుడ్ కోర్టులు ఆదివారం కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అంతకుముందు తుమ్మల యుగంధర్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి సాధారణంగా మొహమ్మద్ షారుక్ స్వాగతం పలికి తదనంతరం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ షైజా ఫుడ్ కోర్ట మునుముందు ఎంతగానో డెవలప్ కావాలని అదేవిధంగా ఈ షాపు దిన దినం అభివృద్ధి చెందాలని ఖమ్మం ప్రజలు ఇక్కడికి వచ్చి వీరి సేవలను ఉపయోగించు కోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ ఆశిరఫ్, ముహమ్మద్ షారుక్, వేముల వెంకట్, షేక్ ఖదీర్, మొహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ సమీ, నల్లమల వేణు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాంపూర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్

సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్



నేటిశుభోదయ:తలకొండపల్లి :గ్రామంలో తాగునీటి సమస్య తీర్చిన గ్రామ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో నీటి కొరత ఏర్పడినందున రాంపూర్ జంగారెడ్డిపల్లి వెళ్లే రోడ్డుకు ఉన్న గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న బోరు మోటర్ రిపేర్ అవడంతో అందులో కొత్త బోర్ మోటార్ దించి తాగునీటి సమస్య తీర్చిన గ్రామ సర్పంచ్ మరియు గత వారం పది రోజుల నుంచి ఈదురుగాలులు వర్షాలకు కరెంటు సరిగ్గా రాకపోవడంతో స్వయంగా సర్పంచ్ దగ్గర ఉండి బస్టాండ్ ఆవరణంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్ మరమ్మత్తులు చేయించి గ్రామంలో కరెంటు కొరత కూడా లేకుండా చేసిన రాంపూర్ గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్,చెరువు సొసైటీ జనరల్ సెక్రెటరీ చిలకం శేఖర్ ముదిరాజ్,యువ నాయకులు మొక్తాల నరసింహ గౌడ్,రొయ్యల మహేష్ తిక్కల మల్లేష్, తిక్కల రాజు,విక్రమ్,కరెంటు అధికారులు కుమార్, సుక్క రెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గుప్త దానం కంటే రక్తదానం గొప్పది

మానవత్వంతో రక్తదానం చేయండి మానవత్వాన్ని చాటండి.

రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల ఉద్ఘటన...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 14 నేటి శుభోదయ :ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లోక్ భవన్ లో జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులను రక్త దాతలకు రక్త ప్రోత్సాహకులకు సంస్థలకు రక్తనిధులకు అందజేశారు.దీంట్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య తరపున ప్రకాష్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అత్యధిక రక్తదానాలు చేయించినందుకు అవార్డు ప్రదానం చేయడం జరిగింది.అలాగే జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామన్ రెడ్డి తరపున జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ ఎమ్మార్వో వర్ని వీరికి అత్యధిక సంఖ్యలో రక్తదాతలను ప్రోత్సహించినందుకు ఈ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుల కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ కోశాధికారి కర్రూ రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ హాజరైనారు.ఈ సందర్భంగా లోక్ భవన్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.అందులో 87 సార్లు రక్తదానం చేసిన తోట రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ శివ ప్రతాప్ శుక్ల ప్రత్యేకంగా అభినందించారు.

సింగరేణిలో దోపిడి పై సమగ్ర దర్యాప్తు జరగాలి

రూ.1,600 కోట్ల గల్లంతుపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి కమిషన్ వేయాలి

- సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధుల మళ్లింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలి


- ఈ బాగోతాన్ని ప్రధాని మోదీ, అమిత్ షా దృష్టికి తీసుకెళ్తా

- బీజేపీ జాతీయ నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: సింగరేణి సంస్థలో చోటుచేసుకున్నట్లు భావిస్తున్న భారీ అక్రమాలు, నిధుల మళ్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉన్నతస్థాయి విచారణ కమిషన్ను ఏర్పాటు చేసి వాస్తవాలను ప్రజల ముందుంచాలని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని, తద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.1,600 కోట్లకు పైగా భారీ గండి పడిందన్న ఆరోపణల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపించి తీరాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై నిష్పాక్షిక విచారణకు ఆదేశించి తమ ప్రభుత్వ పారదర్శకతను నిరూపించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో కొత్తగూడెంలో చేపట్టిన సింగరేణి క్వార్టర్ల నిర్మాణం, కిష్టారం గ్రామ సమీపంలోని సైలో బంకర్ నిర్మాణం, గనుల కేటాయింపులతో పాటు పలు ప్రాజెక్టుల అప్పగింతలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలపై తాము గతంలోనే తీవ్ర స్థాయిలో పోరాటాలు చేశామన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల ప్రాణాలు, రాష్ట్ర సంపదతో కొందరు ప్రభావశీల వర్గాలు చెలగాటం ఆడుతున్నాయనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటన్నింటినీ పూర్తిగా నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. కేవలం బొగ్గు, నిర్మాణాల్లోనే కాకుండా సింగరేణి సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ), డీఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్) నిధుల వినియోగంలోనూ భారీ స్థాయిలో గోల్మాల్ జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ నిధులను ఏయే ప్రాజెక్టులకు ఖర్చు చేశారు, ఎక్కడికి మళ్లించారు అనే పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన పట్టుబట్టారు.సింగరేణి కార్మికుల కఠోర శ్రమతో నిర్మితమైన ఈ ప్రజా సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కుంభకోణంపై వస్తున్న ప్రతి ఆరోపణపైనా నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో సింగరేణి వ్యవహారంపై జాతీయ స్థాయిలోనూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతానని, అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను స్వయంగా కలిసి సింగరేణికి సంబంధించిన అన్ని ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని కోరనున్నట్లు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడించారు.

మాదాపూర్‌లో డ్రగ్స్ ముఠా బట్టబయలు..

డ్రగ్ పెడ్లర్ అరెస్ట్, భారీగా మాదకద్రవ్యాల స్వాధీనం



కూకట్పల్లి ,(నేటిశుభోదయ),జూన్ 14:మాదాపూర్ పోలీసులు, ఎస్ఓటీ (కూకట్పల్లి) సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక దాడిలో డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన ముఠాను ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 13న మాదాపూర్ పరిధిలోని చంద్ర నాయక్ తండాలో ఉన్న ఓ అపార్ట్మెంట్పై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.దాడి సందర్భంగా విజయవాడకు చెందిన ధనేకుల తరుణ్ తేజ (22) అనే యువకుడు నిషేధిత మాదకద్రవ్యాలతో పట్టుబడ్డాడు. విచారణలో అతడు విజయవాడకు చెందిన కొందరి నుంచి డ్రగ్స్ సేకరించి హైదరాబాద్లో విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:ఎండీఎంఏ డ్రగ్ -- 15 గ్రాములుఓజీ కుష్ గంజాయి -- 382 గ్రాములు9 మొబైల్ ఫోన్లు2 డిజిటల్ వెయింగ్ మెషీన్లుడ్రగ్స్ వినియోగానికి సంబంధించిన పరికరాలు, ప్యాకింగ్ సామగ్రిపోలీసుల వివరాల ప్రకారం, విజయవాడకు చెందిన కార్తీక్ మరియు పృథ్వీ అనే ఇద్దరు వ్యక్తులు ఈ డ్రగ్స్ సరఫరా వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం వారు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.అదేవిధంగా, దాడి సమయంలో ఫ్లాట్లో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న ఎనిమిది మంది యువకులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు గుర్తించారు. వారు కూడా నిందితుడు తరుణ్ తేజ నుంచి ఎండీఎంఏ, ఓజీ కుష్ గంజాయిని కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించేందుకు, పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు మరియు మూల సరఫరాదారులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తిడ్రగ్స్కు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాదాపూర్ పోలీసులు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు గోప్యంగా మాదాపూర్ పోలీసులకు తెలియజేయవచ్చని తెలిపారు.ఈ ఆపరేషన్ను కూకట్పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ పర్యవేక్షించగా, ఎస్ఓటీ కూకట్పల్లి మరియు మాదాపూర్ పోలీసుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు.

యువత ప్రతిభ వికాసానికి క్రీడలు వేదిక

అలియాబాద్‌లో ఘనంగా ముగిసిన కేకేఆర్ క్రికెట్ టోర్నమెంట్

విజేతగా తుర్కపల్లి, రన్నరప్‌గా యాదారం జట్టు



శామీర్ పేట , జూన్ 14: యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కమటం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహభరితంగా ముగిసింది. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. క్రీడలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుతాయని చెప్పారు.టోర్నమెంట్లో తుర్కపల్లి జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చి విజేతగా నిలవగా, యాదారం జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి స్థానం సాధించిన తుర్కపల్లి జట్టుకు రూ. 20 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని, రన్నరప్‌గా నిలిచిన యాదారం జట్టుకు రూ. 10 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీని ప్రదానం చేశారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణలో భాగస్వాములైన నిర్వాహకులను, క్రీడాకారులను అతిథులు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు తరచూ నిర్వహించడం ద్వారా యువతలో పోటీతత్వం పెంపొందడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, కాంగ్రెస్ నాయకురాలు కన్రెడ్డి మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు ముద్దం సుధాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, గూడె వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కమటం కృష్ణారెడ్డి, సాయికృష్ణ, బాబు, రాంప్రసాద్, రాఘవరెడ్డి, సాయికుమార్, నాగమల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్యూఐ మేడ్చల్ ఇన్చార్జి రాము, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీనివాస్, యువ క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.క్రీడాస్ఫూర్తి, ఉత్సాహం, పోటీతత్వంతో సాగిన ఈ టోర్నమెంట్ స్థానిక యువతకు ప్రోత్సాహాన్నిచ్చిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

జన నాయకా, జేజేలు. తెలంగాణ భవిష్యత్తుకు '65 వసంతాలు'

ప్రజల అండగా వర్ధిల్లు నూరేళ్లు నిండుగా ప్రజాపథంలో 65 వసంతాల 'భట్టి' ప్రస్థానం స్ఫూర్తిదాయకం

- తెలంగాణ ప్రగతి రథసారథికి జన్మదిన జేజేలు

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ రాజకీయ యవనికపై ప్రజల నాడిని పట్టి చూసి, వారి గుండె చప్పుడును పాలనా విధానాలుగా మలచగల అరుదైన ప్రజా నాయకుడు మల్లు భట్టి విక్రమార్క. కేవలం అధికార పీఠాలకే పరిమితం కాకుండా, నిరంతరం జనం మధ్య నడుస్తూ, జనంతోనే శ్వాసిస్తూ అసాధారణ ప్రజాదరణను సొంతం చేసుకున్నారాయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వ ప్రధాన విప్, డిప్యూటీ స్పీకర్‌గా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎల్పీ నేతగా, ప్రతిపక్ష నాయకుడిగా ఆయన అందించిన సేవలు రాజకీయ శ్రేణులకు దిక్సూచిగా మారాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిగా అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, రాష్ట్ర సమగ్ర పునర్నిర్మాణానికి ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. జూన్ 15, 2026 సోమవారం ఆయన 65వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న శుభ సందర్భాన ఆయన బాల్య ప్రస్థానం, సుదీర్ఘ ప్రజా పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పరిపాలనా విధానాలపై "నేటి శుభోదయ" ప్రతినిధి మాధవరావు యెగినాటి తో ముఖాముఖిగా నిర్వహించిన సందర్భంగా ప్రత్యేక కథనం.

కష్టాల కొలిమిలో కాగిన నాయకత్వం



మల్లు భట్టి విక్రమార్క 1961 జూన్ 15న ఖమ్మం జిల్లా వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం అనే ఒక సాధారణ గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మల్లు అఖిలాండ, మల్లు మాణిక్యం. తండ్రి మాణిక్యం వ్యవసాయ వృత్తిని కొనసాగిస్తూనే గ్రామీణ వైద్యుడిగా (ఆయుర్వేదం) పేదలకు ఎనలేని సేవలు అందించేవారు. నాటి సామాజిక-ఆర్థిక అసమానతలు, రవాణా సౌకర్యాల లేమి వంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూనే భట్టి విక్రమార్క తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు.పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ కాలినడకన దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ బాల్య అనుభవాలు, పల్లెటూరి కష్టాలు ఆయనలో క్షేత్రస్థాయి ప్రజల అవసరాలు, అణగారిన వర్గాల సమస్యలపై లోతైన సానుభూతిని, అవగాహనను నింపాయి. అందుకే భట్టి విక్రమార్క కి ప్రజల కష్టాలు కేవలం అధికారుల నివేదికల ద్వారా 'వినిపించేవి' కావు. స్వయంగా 'అనుభవించినవి.



కాంగ్రెస్‌కు జీవం పోసిన చారిత్రక 'పీపుల్స్ మార్చ్' ఒక నిశ్శబ్ద విప్లవం

రాజకీయాల్లో యాత్రలు చేయడం ఒక ఎత్తు, కానీ భట్టి విక్రమార్క చేపట్టిన "పీపుల్స్ మార్చ్" పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రను మలుపు తిప్పిన ఒక మైలురాయి. 2019లో కాంగ్రెస్ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న వేళ, అధిష్టానం ఆదేశంతో సీఎల్పీ నేతగా భట్టి బాధ్యతలు చేపట్టి, అసెంబ్లీలో నాటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గర్జించారు. ఆ గర్జనే క్షేత్రస్థాయిలో 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రగా రూపాంతరం చెందింది.2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో ప్రారంభమైన ఈ సుదీర్ఘ పాదయాత్ర 109 రోజుల పాటు, 36 నియోజకవర్గాల్లోని 600 పైగా గ్రామాలను తాకుతూ 1,365 కిలోమీటర్ల మేర సాగింది. ఎండను, వానను లెక్కచేయక సాగిన ఈ యాత్రలో నాటి ధరణి పోర్టల్ లోపాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దగాను ప్రజల తరఫున నిలబడి ఎండగట్టారు. దేవరకొండ సమీపంలో 1,000 కిలోమీటర్ల మైలురాయి దాటినందుకు గుర్తుగా ప్రత్యేక స్థూపాన్ని ఆవిష్కరించారు. జూలై 2, 2023న ఖమ్మంలో రాహుల్ గాంధీ సమక్షంలో ముగిసిన ఈ యాత్రే, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బలమైన పునాది వేసింది.

అధికార హోదాను దాటిన మానవత్వం గంగూబాయి, లక్ష్మీబాయిలపై ఆదరణ

భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానం అంతా మానవీయ కోణంతో కూడుకున్నది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆదిలాబాద్ జిల్లా దేవగూడ గ్రామంలో గంగూబాయి, లక్ష్మీబాయి అనే ఇద్దరు సామాన్య ఆదివాసీ మహిళలు ఆయనకు ఆతిథ్యమిచ్చి, ఆత్మీయంగా చద్ది అన్నం పెట్టారు.సహజంగా నాయకులు ఎన్నికల తర్వాత ఇవన్నీ మర్చిపోతుంటారు. కానీ, భట్టి విక్రమార్క తాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆ పేద మహిళలను మరువలేదు. తన కుమారుడి వివాహ వేడుకకు వారిని ప్రత్యేకంగా హైదరాబాద్‌కు రప్పించి, సముచితంగా గౌరవించి తన అపూర్వమైన మానవీయ కోణాన్ని చాటుకున్నారు. అధికార హోదాలు మారినా ఆత్మీయత మారదని నిరూపించిన అరుదైన ప్రజా నాయకుడు ఆయన.

నిద్రలేని రాత్రులు- ఆర్థిక క్రమశిక్షణ

ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క ముందున్నది పూలపాన్పు కాదు. ముళ్ల బాట. గత పాలనలోని అస్తవ్యస్తమైన ఖజానా స్థితిని ఏమాత్రం దాచకుండా, పూర్తి పారదర్శకతతో రాష్ట్ర ప్రజల ముందు ఆర్థిక శ్వేతపత్రం రూపంలో ఉంచడం ఆయన నిఖార్సైన నిజాయితీకి నిదర్శనం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి ప్రగతి వైపు నడిపించేందుకు, ఈ 30 నెలల స్వల్ప కాలంలో తెలంగాణ భవిష్యత్తు కోసం ఆయన వందల రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు నెల మధ్యలో కూడా జీతాలు రాని దుస్థితి ఉండేది. కానీ భట్టి ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్ల నేడు తెలంగాణలో నెల తిరిగేసరికి, ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడుతున్నాయి. ఈ ఒక్క మార్పు చాలు ఆయన పాలనా దక్షతకు నిలువెత్తు సాక్ష్యం.

- రేవంత్, భట్టి జోడెద్దుల పాలన 2047 నాటికి గ్లోబల్ ఎకానమీగా తెలంగాణ

నేడు తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రధాన కారణం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అద్భుత సమన్వయం. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న 'జోడెద్దులు'గా వీరిద్దరూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క తనదైన మేధోమథనంతో బలమైన ఆర్థిక చేదోడును అందిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 2047 నాటికి తెలంగాణను త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సుదీర్ఘ ప్రతిష్టాత్మక లక్ష్యానికి కావలసిన పక్కా వ్యూహాత్మక ప్రణాళికల రూపకల్పనలో భట్టి విక్రమార్క అత్యంత కీలక భూమిక పోషిస్తున్నారు.

సమగ్ర ప్రగతి మహిళా సాధికారతకు 'హరిత శక్తి' ఊతం

ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ అభివృద్ధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలువుతున్న ప్రజా రంజక పాలన వరకు భట్టి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. పేదవాడి సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లు, అన్నదాతల కళ్లలో ఆనందం చూసే రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన ఉచిత బస్సు ప్రయాణం, సింగరేణి కార్మిక కుటుంబాల జీవన ప్రమాణాల పెంపు. ఇలా ప్రతి పథకంలోనూ ఆయన సమతుల్యత స్పష్టంగా గోచరిస్తుంది.ముఖ్యంగా ఇంధన శాఖా మంత్రిగా భట్టి ఆలోచనల నుంచి పుట్టిన సోలార్ ప్రాజెక్టులు కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కావు. అవి మహిళా సాధికారతకు సరికొత్త చిరునామాలు. స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న సోలార్ ప్లాంట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. ఒకప్పుడు ఉపాధి కోసం ఎదురుచూసిన చేతులే నేడు 'హరిత శక్తి'ని ఉత్పత్తి చేస్తూ ఆర్థిక స్వేచ్ఛను, ఆత్మవిశ్వాసాన్ని అనుభవిస్తుండటం ఒక విప్లవాత్మక మార్పు.తెలంగాణలో పేదవాడికి పెద్దపీట వేసే ఆదర్శవంతమైన 'ఇందిరమ్మ రాజ్యం' స్థాపించడమే పరమ లక్ష్యంగా భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి, త్యాగ నిరతికి నిలువెత్తు రూపం శ్రీమతి సోనియా గాంధీ దిశానిర్దేశం, దేశవ్యాప్తంగా జనం కోసం నడుస్తున్న నిరంతర జననేత రాహుల్ గాంధీ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన బాటలు వేస్తున్నారు. పాలన అంటే అధికార ప్రదర్శన కాదు. బాధ్యతాయుతమైన సేవ అని నిరూపించిన అరుదైన వ్యక్తిత్వం ఆయనది. సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి జోడెద్దులా రాష్ట్రాన్ని నడిపిస్తూ, జనం నడుమ నడుస్తూ, వారి కన్నీళ్లను తుడిచే భట్టి విక్రమార్క గ నేడు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు ఒక నమ్మకమైన భరోసాగా, ధీశాలిగా నిలిచారు.ఈ 65వ జన్మదినోత్సవ శుభ సందర్భాన, తెలంగాణ ప్రగతి రథసారథి, ప్రజా హృదయ విజేత అయిన ఆ జననాయకుడికి తెలంగాణ సమాజం ముక్తకంఠంతో హృదయపూర్వక జన్మదిన జేజేలు పలుకుతోంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 2047 నాటి డాలర్ ఎకానమీ ఆర్థిక లక్ష్యాన్ని ముద్దాడుతూ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిద్దాం మరి.




ప్రైవేట్ పాఠశాలల్లో నోటుబుక్స్ విక్రయాలు

- కుదేలవుతున్న చిరు వ్యాపారులు- బుక్ స్టాల్స్ యజమానుల్లో ఆందోళన

భద్రాచలం, నేటి శుభోదయ :: విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రతి ఏడాది బుక్ స్టాల్స్ వద్ద కనిపించే రద్దీ ఈసారి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో చిన్న వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులకు నేరుగా నోటుబుక్స్, ఇతర విద్యా సామగ్రిని విక్రయించడం వల్ల స్థానిక బుక్ స్టాల్స్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడిందని వ్యాపారులు ఆరోపిస్తున్నారు.జీఎస్టీ, ట్రేడ్ లైసెన్సులు తీసుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం నిర్వహిస్తున్న తమలాంటి చిరు వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారని వారు వాపోతున్నారు. దశాబ్దాలుగా పుస్తకాలు, నోటుబుక్స్ విక్రయాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు.సాధారణంగా పాఠశాలలు ప్రారంభమయ్యే ఈ సీజన్‌లోనే ఏడాది మొత్తం వ్యాపారంలో అధిక భాగం జరుగుతుందని, ఆ ఆశతో ముందుగానే భారీ మొత్తంలో నోటుబుక్స్, స్టేషనరీ సామగ్రిని కొనుగోలు చేసి నిల్వ ఉంచామని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈసారి అమ్మకాలు గణనీయంగా తగ్గిపోవడంతో పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో నోటుబుక్స్ విక్రయాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. విద్యార్థుల ప్రయోజనాలతో పాటు చిన్న వ్యాపారుల జీవనోపాధిని కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు."విద్యార్థుల విద్యకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా సమతుల్య విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలి" అని బుక్ స్టాల్స్ యజమానులు అభిప్రాయపడుతున్నారు.

అమ్మపాలెం లో ఘనంగా బిఆర్ ఎస్ జెండా పండుగ

- హాజరైన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతగాక రాష్ట్రాన్ని అధోగతి పాలైస్తున్నారని, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, సంక్షేమ పథకాలు అమలు కావట్లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దుయ్యబట్టారు.ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చడం లేదని మండిపడ్డారు.ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలంలోని అమ్మపాలెంలో ఎంపీ రవిచంద్ర శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తదితర ప్రముఖులతో కలిసి ఆదివారం సాయంత్రం గులాబీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.ఫోటాబాయ్,బడేబాయ్ ఇద్దరు కలిసి బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన చేస్తున్నారని,అక్రమంగా కేసులు బనాయిస్తున్నారన్నారు.రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోడీని తరచూ కలుస్తూ కూడా తెలంగాణ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి నిధులు రాబట్టడం లేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.అధికారులు పాలకులకు వత్తాసు పలుకకుండా సంయమనం పాటించాలని, న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.యువత (జెన్ జీ) మేల్కొన్నదని, తమిళనాడులో మాదిరిగా ఇక్కడ కూడా మార్పు రావడం తథ్యమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గనిర్దేశనంలో తాను, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు రాజీవ్ సాగర్ తదితరులం ఢిల్లీ వెళ్లి దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కల్పించాల్సిందిగా విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ బాలకృష్ణన్ ను కలిసి రావడం జరిగిందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.కేసీఆర్ హయాంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలకు సముచిత స్థానం లభించగా, రేవంత్ రెడ్డి పాలనలో అందుకు భిన్నంగా అన్ని విధాలా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడేందుకు సంసిద్ధంగా ఉన్నారని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేపట్టనున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ గెల్చుకోవడం ఖాయమని ఆయన ధీమాగా చెప్పారు. మొత్తం జెండావిష్కరణ సందర్భంగా అమ్మపాలెం విచ్చేసిన ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ తాతా మధులకు పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు,పోట్ల శ్రీనివాస్,కిలారి మాధవరావు, పోట్లపల్లి జీడయ్య,బేరంగుల బ్రహ్మం తదితర ప్రముఖులు డీజే,డప్పుచప్పుళ్లు,పూలు జల్లుతూ,బాణసంచా కాలుస్తూ,మహిళలు ఆడుతూ పాడుతూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధులను కిలారి మాధవరావు,పోట్ల శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్,రావెళ్ల శ్రీనివాస్,జడ రాజ్ కుమార్, ఎస్కే ఖాదర్, చిరంజీవి,నాగేంద్రమ్మ, రాంమూర్తి,సైదులు,లాలయ్య తదితర ప్రముఖులతో కలిసి వందలాది కార్యకర్తలు గులాబీ జెండాలు చేతబూని, గులాబీ కండువాలు ధరించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలతో అమ్మపాలెం హోరెత్తింది.

నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

- విద్యార్థుల కోసం కొత్త పథకం పుస్తకాలు,రాగిజావ పంపిణీ ప్రారంభం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: సుదీర్ఘ వేసవి విరామానికి తెరపడింది. సరికొత్త ఆశలు, ఆశయాలతో తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజుల పాటు సెలవుల మజాను ఆస్వాదించిన విద్యార్థులు. మళ్లీ పుస్తకాల సంచులు సర్దుకుని క్లాస్‌రూమ్‌ల వైపు అడుగులు వేయనున్నారు. విద్యార్థుల రాకతో ఇన్నాళ్లూ నిశ్శబ్దంగా ఉన్న స్కూల్ ఆవరణలన్నీ మళ్లీ పిల్లల సందడితో కోలాహలంగా మారనున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు ఇప్పటికే తరగతి గదులను శుభ్రం చేయించి సర్వం సిద్ధం చేశాయి.

- లక్ష మందికి పైగా టీచర్లు విధుల్లోకి

రాష్ట్రంలో దాదాపు 26,000 కు పైగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలతో పాటు వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు సోమవారం నుంచి ఒకేసారి తెరుచు కోనున్నాయి.ఈ స్కూళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సుమారు 1.10 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది తమ విధులకు హాజరు కానున్నారు. నిజానికి జూన్ 12నే స్కూళ్లు తెరుచుకోవాల్సి ఉన్నప్పటికీ, ఎండల తీవ్రత దృష్ట్యా అధికారులు జూన్ 15కి వాయిదా వేశారు. ఈ మూడు రోజుల పనిదినాల నష్టాన్ని భర్తీ చేసేందుకు జూలై 11న వచ్చే రెండో శనివారం నాడు పాఠశాలలను యథావిధిగా నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది.



- కొత్త అకడమిక్ క్యాలెండర్

పాఠశాల విద్యాశాఖ రూపొందించిన నూతన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది మొత్తం 227 పనిదినాలు ఉంటాయి. దీని ప్రకారం జూలై 31 లోపు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (ఎఫ్ ఏ -1), సెప్టెంబర్ 21 నాటికి ఎఫ్ ఏ -2, అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ ఏ -1) పరీక్షలు నిర్వహిస్తారు. ఇక పండుగ సెలవుల విషయానికి వస్తే, అక్టోబర్ 10 నుండి 22 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుండి 27 వరకు క్రిస్మస్ సెలవులు (మిషనరీ స్కూళ్లకు), అలాగే 2027 జనవరి 13 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఈ పూర్తి విద్యా సంవత్సరం 2027 ఏప్రిల్ 23తో ముగుస్తుంది, ఆ మరుసటి రోజు నుంచే విద్యార్థులకు మళ్లీ వేసవి సెలవులు ప్రారంభమవుతాయి.

- మొదటి రోజే పుస్తకాలు, రాగిజావ పంపిణీ

ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా స్కూల్ తెరిచిన మొదటి రోజే ఉచితంగా పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీనితో పాటు విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపరచడం, బడికి వచ్చేలా ప్రోత్సహించే లక్ష్యంతో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని, రాగిజావ పంపిణీని కూడా ఈసారి పకడ్బందీగా అమలు చేయనున్నారు. కొత్త క్లాసులు, సరికొత్త పాఠాలతో ప్రారంభం కానున్న ఈ విద్యా ప్రయాణం కోసం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



చిన్నారులను అశ్వీరదించిన బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని గౌండ్లపాలెం గ్రామంలో బొల్లం అనిల్ కుమార్, వసంత దంపతుల బారసాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, 7వ వార్డు సభ్యులు బొడ్డురామకృష్ణ, కృష్ణకుమారి, కామినేని శ్రీనివాసరావు సతీమణి శ్రీదేవి, పరుచూరి రామారావు, పాడిబండ్ల కృష్ణపియ, బొడ్డు రంగయ్య, నిజంగానే వెంకటేశ్వరరావు, బొడ్డు నాగ ప్రతాప్, నల్లమల్ల భద్రం, పుచ్చకాయల బాబు, దార్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

శ్రీ మహాలక్ష్మి ఆలయం లో ప్రత్యేక పూజలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని, జూన్ -14, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లోని శ్రీ మహాలక్ష్మి, పోచమ్మ తల్లి దేవాలయాలలోఆదివారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థప్రసాదాలను అందజేసి మహాఆశీర్వచనం చేశారు. అనంతరం రావులచెరువు సుందరీకరణ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు చూసించారు. సంబంధిత అధికారులను అడిగి వివరాలను సేకరించారు. భారీ వర్షాలు కురవక ముందే సుందరీకరణ పనులు వేగవంతంగా పనులు చేయాలని సూచించారు. అవసరమైతే రాత్రింబవళ్లు పనులు చేయాలని ఆదేశించారు. వర్షాలు పడితే పనులు చేయకుండా ఆటంకాలు ఏర్పడతాయని,అభివృద్ధి పనులు నిలిచిపోతాయని అన్నారు. అభివృద్ధి పనులలో ఎవరైనా స్థానికంగా ఇబ్బందులు పెడుతున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఎవరైనా ఇబ్బందులు పెడితే తెలుపాలని అన్నారు. త్వరితగతిన సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆయన తెలిపారు. మంత్రి వెంట మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, ప్రసాద్, శశిభూషన్ కాచే, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న , కౌన్సిలర్స్ ,ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు దుద్దిల్ల గణపతి, పెరుగు తేజ, ఆకుల చెందు పటేల్ అలియాస్ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్యాన్లు , ట్యూబ్ లైట్లు వితరణ



: తుమ్మల ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్లో గవర్నమెంట్ హాస్పిటల్ కి 130 ట్యూబ్ లైట్స్, 30 ఫ్యాన్లను కొంగర రాధాక్రిష్ణ వితరణ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా ఆదివారం హాస్పటల్ డిప్యూటి సూపరిండెంట్ కిరణ్ కుమార్ కి అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు దొబ్బల సురేష్ , చంద్ర శశి కుమార్, కొంగర రాధాకృష్ణ ని తుమ్మల యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, రావూరి సైదు బాబు, ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



నిజామాబాద్ రూరల్ డిచ్‌పల్లి నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 14: డిచ్‌పల్లి మండల కేంద్రంలోని సీఎంసీ (జవీజ) వద్ద ఆదివారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు మరియు బైక్ పరస్పరం ఢీకొన్న ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.సబ్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ వైపు వెళ్తున్న ఒక కారు, శుద్ధపల్లి నుండి నిజామాబాద్ వైపు వెళ్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది.మృతుడు రామ్ ధనుష్ (19). ప్రమాద తీవ్రతకు ఈ యువకుడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.తేజ అనే మరో యువకుడు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.బాధితులిద్

సరిహద్దు దాటి భారత్‌లో అడుగుపెట్టిన పాకిస్థానీ.. దొరికేశాడు..




శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నిమ్రీ గ్రామం సమీపంలో ఓ పాకిస్థాన్ పౌరుడిని అధికారులు పట్టుకున్నారు. భద్రతా పరంగా దీన్ని భారీ విజయంగా చెప్పుకోవచ్చు. భారత సైన్యం చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు కలిసి నిర్వహించిన 'ఆపరేషన్ నిమ్రీ' ఫలితంగా అతడు దొరికాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ పాకిస్థాన్ పౌరుడు అనుమానాస్పదంగా నియంత్రణ రేఖను దాటాడు. నిర్దిష్ట నిఘా సమాచార ఆధారంగా అప్రమత్తమైన చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త బృందం ఆ వ్యక్తిని అడ్డుకుని, భద్రతా ఉల్లంఘన జరిగే అవకాశాన్ని నివారించింది. "నిర్దిష్ట నిఘా సమాచార ఆధారంగా, అప్రమత్తంగా ఉన్న చినార్ వారియర్స్ జమ్మూ కశ్మీర్ పోలీసులతో కలిసి జూన్ 12న కుప్వారాలోని నిమ్రీ గ్రామం సమీపంలో అనుమానాస్పద పరిస్థితుల్లో నియంత్రణ రేఖ దాటిన ఓ పాక్ పౌరుడిని పట్టుకున్నారు. వేగంగా స్పందించిన చినార్ వారియర్స్, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త బృందం ఆ వ్యక్తిని అడ్డుకుని, భద్రతా ఉల్లంఘన జరిగే ప్రమాదాన్ని నివారించింది. చొరబాటుదారుడిపై ప్రస్తుతం దర్యాప్తు సాగుతోంది" అని చినార్ కార్ప్స్ ఎక్స్ ద్వారా పోస్టు చేసింది. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) అంటే భారత్, పాకిస్థాన్ అధీన ప్రాంతాల మధ్య ఉన్న సైనిక విభజన రేఖ. ఈ ప్రాంతం చాలా కీలకం. ఉగ్రవాదులు చొరబడకుండా సైనికులు నిరంతరం పనిచేయాల్సి ఉంటుంది.

డీకే శివకుమార్‌కు కొత్త తలనొప్పి.. ఇదేం కర్మరా బాబు



బెంగళూరు: కర్ణాటక రాజకీయాలు రోజుకో మలుపుతిరుగుతున్నాయి. ఎన్నో అపసోపాలు పడి ఎట్టికేలకు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన డీకే శివకుమార్‌కు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం తనకు కీలక శాఖ కేటాయించలేదని పార్టీ సీనియర్ నేత రామలింగారెడ్డి రాజీనామా అనంతరం అది సద్దుమణగడం జరిగింది. ఇప్పుడు తాజాగా మరోనేత డీకే శివకుమార్‌పై అసమ్మతి గళం వినిపిస్తున్నారు. కన్నడ మంత్రి కృష్ణ బైరేగౌడకు ఇటీవల జరిగిన క్యాబినేట్ విస్తరణలో బెంగళూరు డెవలఫ్‌మెంట్ ఫోర్ట్ పోలియో కేటాయించారు. అయితే అందులో కీలకమైన గ్రేటర్ బెంగళూరు అభివృద్ధి బాధ్యతలు సీఎం వద్దే ఉండటం, బీడీఏ, బీఎంఆర్‌డీఏ వంటి కీలక సంస్థలు కూడా ఆయన పరిధిలో ఉండడంతో ఆయనకు అధికార విభజనపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో కృష్ణబైరే గౌడ స్పందించారు. తనకు కేటాయించిన ఫోర్ట్ పోలియోపై స్పష్టతనివ్వాలని సీఎం శివకుమార్‌ను కోరారు. కృష్ణబైరే గౌడ మాట్లాడుతూ " నాకు ఎలాంటి అసంతృప్తి లేదు. బెంగళూరు అభివృద్ధిని పర్యవేక్షించే కష్టమైన బాధ్యతను పార్టీ నాకు అప్పగించింది. ఇది చాలా కఠినమైన పని. నేను దీనిని అధికార సమస్యగా చూడటం లేదు. ఇలాంటి బాధ్యత తీసుకునేటప్పుడు స్పష్టత ఉండాలి, ఎందుకంటే నేను ఏ బాధ్యత తీసుకున్నా నా వైపు నుండి జవాబుదారీతనం ఉంటుంది. స్పష్టత ఉన్నప్పుడే మనం ఫలితాలను అందించగలం," అని గౌడ అన్నారు.నాకు ఒక బాధ్యత ఇచ్చినప్పుడు దానిపై స్పష్టత ఆశిస్తానని పేర్కొన్నారు. అయితే ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని సీఎం తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాగా ఈ అంశంమై కృష్ణబైరే గౌడ ఇదివరకే అదిష్ఠానంతో చర్చించడానికి ఢిల్లీ వెళ్లినట్లు సమాచారం. ఇక కర్ణాటకలో గత వారం కేబినెట్ విస్తరణలో మొత్తం 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయగా.. ఇంకా 21 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలపై తీవ్ర స్థాయిలో లాబీయింగ్ కొనసాగుతోంది. ఒక్కో శాఖ కేటాయింపే ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యం పొందుతుండటంతో కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

భారత్ తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్



ఢిల్లీ: కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను నియమించింది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ కాలం జూన్ 30 నుంచి ముగుస్తుంది. ఆరోజే ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరిస్తారించనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలు లేదా ఆయనకు 62 ఏళ్ల వయస్సు వచ్చే వరకు, ఈ రెండింటిలో ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ సేవలందిస్తున్నారు, ఖడక్ వాస్లాలోని ప్రతిష్టాత్మక 'నేషనల్ డిఫెన్స్ అకాడమీ' (ఎనీఏ) పూర్వ విద్యార్థి. ఆయన డిసెంబర్ 1986లో ఆయన భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత ఆర్మీకి సేవలందిస్తున్నారు. విస్తృతశ్రేణి కమాండ్, స్టాఫ్,లాంటి పలు వ్యూహత్మక బాధ్యతలు నిర్వహించారు. గతంలో లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ గతంలో సాయుధ రెజిమెంట్‌కు, సాయుధ బ్రిగేడ్ తిరుగుబాటు నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేశారు. ప్రతిష్టాత్మక సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు నాయకత్వం వహించారు. ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ జీవోసీగా పని చేశారు. కాగా ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జూన్ 2024 లో బాధ్యతలు స్వీకరించారు.

తెలంగాణలో ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్



హైదరాబాద్: తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దట్టమైన మబ్బులు నగరాన్ని కమ్మేశాయి. పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్.. హైదరాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్‌కు ఆరెంజ్ అలర్ట్.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. సిద్దిపేట్, జగిత్యాల, భద్రాద్రి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. హైదరాబాద్‌లోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఇబ్రహీంపట్నం, ఆదిభట్లలో కుండపోత వర్షం కురుస్తోంది. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం పడుతోంది. సదాశివపేటలో ఈదురుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి. భారీ వర్షానికి శంషాబాద్ అతలాకుతలమైంది. శంషాబాద్ ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. బస్టాప్ సెల్లార్‌లోకి వరద నీరు చేరింది. శంషాబాద్‌లో భారీవర్షంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. 16 తేదీ నుంచి అధిక వర్షాపాతం నమోదవుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. వరుసగా మూడు రోజులు తమ ప్రాంతంలో వర్షాలు కురిస్తేనే రైతులు విత్తనాలు వేసుకోవాలని ఆమె సూచించారు. హైదరాబాద్‌లో 17,18 తేదీలలో భారీ వర్ష సూచన ఉందని.. ఎల్‌నీలో ఎఫెక్ట్ ఆగస్ట్,సెప్టెంబర్‌లో ఉంటుందన్నారు. ఎల్‌నీలో ప్రభావంతో చలికాలంలో ఎండలు ఎక్కువ ఉంటాయని.. ఎండాకాలం ఉండాల్సిన వేడి కంటే ఎక్కువ నమోదు అవుతుందని తెలిపారు.


మందుల్లేకుండా కేన్సర్ చికిత్స!

నానో కణాలతో సాధ్యమంటున్న శాస్త్రవేత్తలు

ఎలుకలపై ప్రయోగాలు విజయవంతం

రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదల స్టాప్!

ఇజ్రాయెలీ శాస్త్రవేత్తల ఘనత



మందుల్లేకుండా కేన్సర్‌ను నయం చేస్తానని ఎవరైనా చెప్పారనుకోండి.. అస్సలు నమ్మబుద్ధి కాదు. అయితే ఇప్పటికిప్పుడు కాదు కానీ.. భవిష్యత్తులో ఈ అద్భుతం సాధ్యమే అంటోంది టెక్‌నియాన్ విశ్వవిద్యాలయం. ఇజ్రాయెల్‌లోని ఈ సంస్థ ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలిచ్చాయి. నానో స్థాయి గుళికలతో ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో కఠినమైన ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదల మందగించినట్లు స్పష్టమైంది. కేన్సర్ బారిన పడితే మరణం తథ్యమన్న కాలం ఎప్పుడో పోయింది. కానీ.. పూర్తిస్థాయి చికిత్స కూడా ఇప్పటివరకూ అందుబాటులో లేదు. కీమోథెరపీ, శస్త్రచికిత్స, రేడియేషన్ వంటి సంప్రదాయ పద్ధతులతో మనిషి జీవితకాలాన్ని గణనీయంగా పెంచుకునే వీలైతే ఉంది. కానీ.. వీటితో దు?రప్పభావాలు చాలా ఎక్కువ. టెక్‌నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలు ఈ పరిస్థితిని సమూలంగా మార్చేయగల సామర్థ్యమున్నవి. అత్యాధునిక నానో కణాలను తయారు చేసిన వీరు చుక్క మందు కూడా ఇవ్వకుండానే ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ కణితి పెరుగుదలను నిలిపివేయగలిగారు. ఇదెలా సాధ్యమో తెలుసుకోవాలంటే కేన్సర్ కణాలు మన రోగ నిరోధక వ్యవస్థను ఏమార్చేందుకు వేసే ఎత్తుల గురించి అర్థం చేసుకోవాలి. శరీరంలోకి చేరే హానికారక సూక్ష్మజీవులతోపాటు అదుపు తప్పిన కణాలను కూడా ఏరి వేసేందుకు రోగ నిరోధక వ్యవస్థలో కొన్ని రకాల కణాలు నిత్యం పనిచేస్తూనే ఉంటాయి. వీటిని టీ--సెల్స్ అంటారు. కేన్సర్ కణాలు రోగ నిరోధక వ్యవస్థ కళ్ల నుంచి తప్పించుకునేందుకు రకరకాల వ్యూహాలను అనుసరిస్తూంటుంది. ఇందులో భాగంగా కొన్ని రకాల తెల్ల రక్త కణాలను హైజాక్ చేసి కణితి పెరిగేందుకు ఉపయోగించుకుంటాయి. అంతేకాకుండా... రోగ నిరోధక వ్యవస్థ కేన్సర్ కణాలను గుర్తించకుండా చేస్తుంటాయి. టెక్‌నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈ హైజాకింగ్‌ను లక్ష్యంగా చేసుకుని తమ చికిత్స పద్ధతిని అభివృద్ధి చేశారు.

కణితి చుట్టూ రక్షణ కవచంగా...

టెక్‌నియాన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన నానో కణాలను ఎంపీసోమ్స్ అని పిలుస్తున్నారు. కణితిని అతుక్కునేందుకు ఇవి కేన్సర్ కణాలు హైజాక్ చేసిన తెల్ల రక్త కణాలతో పోటీపడతాయి. తద్వారా కణితికి ఒక రక్షణ కవచంగా ఏర్పడి అది మరింత పెరగకుండా నిరోధిస్తాయి. కేన్సర్ కణాలపై, ప్రీ క్లినికల్ మౌస్ మోడళ్లలోనూ ఈ నానో కణాలను వాడినప్పుడు అవి కణితి చుట్టూ అసాధారణ స్థాయిలో గుమికూడినట్లు, పెరుగుదలను నిరోధించినట్లు స్పష్టమైంది. ఈ ఎంపీసోమ్స్‌ను సులువుగా తయారు చేసేందుకు శాస్త్రవేత్తలు ఒక పద్ధతిని అభివృద్ధి చేశారు. నిమిషానికి 20 మిల్లీలీటర్ల నానో కణాలను అంటే గంటకు సుమారు 1.2 లీటర్లు తయారు చేయగలమని ఈ పరిశోధనలకు నేతృత్వం వహించిన ఓఫ్రీ విజెన్‌బ్లిట్ తెలిపారు. పైగా వీటి తయారీకి వాడిన పదార్థాలు సురక్షితమైనవని ఎఫ్‌డీఏ సైతం 'జనరలీ రికగ్నైజ్డ్ యాస్ సేఫ్'గా గుర్తించినవి కావడం గమనార్హం. ట్రిపుల్ నెగటివ్ రొమ్ము కేన్సర్ సంప్రదాయ చికిత్స పద్ధతులకు సులువుగా లొంగదని, ఎంపీసోమ్స్‌తో తాము కణితి పెరుగుదలను నిరోధించడం కేన్సర్ చికిత్సలో చాలా పెద్ద మార్పు అని చెప్పారు. పరిశోధన ఫలితాలు ఏసీఎస్ నానో జర్నల్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

ఇది సర్కారీ నిర్లక్ష్యం!



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జనం సుదీర్ఘకాలం పోరాడి, ఎన్నో బలిదానాలు చేసి సాధించు కున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేసి తీరాలన్న పాలకుల యావ 8 మంది కార్మికుల నిండు ప్రాణాలు తీసింది. సోమవారం సాయంత్రం స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)--1లో ద్రవపు ఉక్కును మోసుకెళ్తున్న భారీ లాడెల్‌లో హఠాత్తుగా విస్ఫోటం సంభవించి, అక్కడ పనిచేస్తున్న 8 మంది క్షణాల్లో మాంసపు ముద్దలుగా మిగలగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. 1,600 డిగ్రీల సెల్సియస్‌తో సలసలకాగుతున్న ఆ ఉక్కు ద్రవం... సమీపంలోని భారీ క్రేన్‌పై పడి అది పూర్తిగా దగ్ధమైందంటే దాని తీవ్రత ఎంతటిదో గ్రహించవచ్చు. ఉద్దేశపూర్వకంగా, నిర్లక్ష్యంతో వ్యవహరించిన పర్యవసానంగా చోటుచేసుకున్న ఈ మరణాలు నిజానికి హత్యలు. దీన్ని కప్పిపుచ్చుకోవటానికే మంత్రి నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం పడరాని పాట్లు పడ్డారు. సీఎం చంద్రబాబు పత్తాలేరు. ముందురోజు వెళ్లిన హోంమంత్రి అనిత కార్మిక కుటుంబాలను పలకరించే ధైర్యం లేక అట్నుంచి అటే పలాయనం చిత్తగించారు. లోకేశ్, పవన్ అర్థంపర్థం లేని మాటలు మాట్లాడి కార్మికుల ఆగ్రహాన్ని చవిచూశారు. 'అకటా వికటపు రాజుకు అవివేకపు మంత్రులు, చాదస్తపు పరివారం...' అనే నానుడి మనకు ఉండనే ఉంది. అందుకు తగినట్టే కార్మిక నేతలు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్ప లేక, రంకెలేస్తూ 'మీకెందుకు... మీ ఇంట్లో ఎవరైనా పోయారా?' అంటూ లోకేశ్ మాట్లా డిన తీరు ఆయన కుసంస్కారానికి నిదర్శనం. రెండేళ్లనుంచి మంత్రిగా ఉన్నా పవన్ అపరిపక్వతను వదుల్చుకోలేకపోతున్నారని ఆయన తీరు తేటతెల్లం చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కర్మాగారాన్ని అమ్మేయాలని చూస్తే తానే అడ్డుకున్నారట. ఘటన జరిగిన కర్మాగారం ఏమిటో, అది ఎవరి అధీనంలో ఉంటుందో కూడా ఆయనకు తెలియ దన్నమాట! పైగా పోరాడదామంటే కార్మికులు కదల్లేదట!! ఇంత పెద్ద విషాద ఘటన తర్వాత, ఇలా చవకబారు మాటలు మాట్లాడటానికి ఆయనకు సిగ్గనిపించలేదు. పైగా 2021లో దీన్ని ప్రైవేటీకరించాలనుకుంటే అప్పటి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంఅసెంబ్లీలో తీర్మానం చేయించి అడ్డుకుందని అదే నగరంలో కేంద్ర ఉక్కుగనుల మంత్రి హెచ్‌డి కుమారస్వామి చెప్పి ఇంకా 24 గంటలు గడవకుండానే అబద్ధాలు చెప్పడానికి ఎంత ధైర్యం ఉండాలి! ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తరఫున వచ్చినవారిపై సహజంగానే ఆగ్రహా వేశాలు పెల్లుబుకుతాయి. పైగా విశాఖ ఉక్కును రక్షిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకొచ్చినవారు గనుక, మీరేం చేశారని ప్రశ్నిస్తారు. 'అప్రయోజకుడికి అహంకారం ఎక్కువన్న'ట్టు గొంతు చించుకుని దబాయిస్తే కార్మికలోకం నోరుమూసుకుని పడి ఉంటుందని లోకేశ్ అనుకుంటున్నట్టున్నారు. ఒకప్పుడు వేలమంది ఉద్యోగులతో కళకళ్లాడుతూ ఉత్పాదనలో దేశంలోనే నంబర్ వన్‌గా, నవరత్నాల్లో ఒకటిగా పేరు తెచ్చుకున్న పరిశ్రమను ఉద్దేశపూర్వకంగా చిదిమేస్తుంటే... ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతుంటే నిలదీయటం నేరమా? ఇంతవరకూ కర్మాగారంలో 7,500 మంది కాంట్రాక్టు కార్మికుల్ని తొలగించారు. నిపుణులైన 6,000 మందిని పనిలో నుంచి తీసేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ పేరిట మరో 2,000 మందిని పంపేశారు. మరోపక్క ఉత్పాదకత పెంచాలని కార్మికుల్ని వేధిస్తున్నారు. 30 ఏళ్లనాటి బ్యాటరీలేఇంకా వినియోగిస్తుండగా, కొన్ని విడి భాగాలు పనికి రాకుండా పోయాయని చెప్పినా అరణ్యరోదనైంది. పైగా విశాఖ ఉక్కు ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉక్కు తయారీలో నాసిరకం రసాయనాలను వాడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుత విషాద ఘటనకు ఇవన్నీ కారణమే. అందుకే ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరగాలి. కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నట్టు మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం, ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలి. ఇదే నగరంలో ఎల్‌జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగినప్పుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెనువెంటనే మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున అంద జేశారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు విశాఖ ఉక్కు విషయంలో డ్రామాలు కట్టిపెట్టి దాని ప్రైవేటీకరణను అడ్డుకోవాలి.

'ఫిఫా'కు అమెరికా గండం!



మరికొన్ని గంటల్లో ప్రపంచవ్యాప్త సాకర్ అభిమానులను 39 రోజులపాటు ఊగించి, శాసించే క్రీడా సంరంభం మొదలుకాబోతోంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య(ఫిఫా) నేతృత్వంలో గురువారం అర్ధరాత్రి 12.30 దాటాక (భారత కాలమానం ప్రకారం చెప్పాలంటే శుక్రవారం) ప్రపంచ ప్రసిద్ధ మెక్సికో సిటీ స్టేడియం(ఎస్టాడియో అజకా) వేదికగా మెక్సికో--దక్షిణాఫ్రికా జట్ల మధ్య సాగే తొలి పోరుతో ఈ జాతరకు అంకురార్పణ జరుగుతుంది. 96 యేళ్ల వరల్డ్ కప్ చరిత్రలో ఇలా మూడు దేశాల్లో ఈవెంట్లు నిర్వహించటం ఇదే తొలిసారి. అమెరికా, కెనడా, మెక్సికో 'ఐక్యంగా, ఒక్కటిగా' నినాదంతో కలిసికట్టుగా బిడ్ వేసి గెల్చుకున్నాయి. ఈసారి జట్ల సంఖ్య 32 నుంచి 48కి పెరగటంతో 104 మ్యాచ్‌లు జరుపుతున్నారు. వీటన్నిటినీ ఈ మూడు దేశాల్లోని 16 నగరాల్లో నిర్వహించనుండగా, ఇందులో 78 మ్యాచ్‌లు, కీలక ఈవెంట్లు తమ దగ్గరే ఉండేలా అమెరికా చూసుకుంది. మెక్సికో, కెనడా చెరి 13 నిర్వహిస్తాయి. 'క్రీడలు ప్రపంచాన్ని ఏకం చేస్తాయి... దేశాల మధ్య సరిహద్దులు చెరిపేస్తాయి' అని క్రీడల నిర్వాహకులు తరచు చెప్పేదంతా బడాయి తప్ప నిజం కాదని మళ్లీ రుజువైంది. 'కొత్త బిచ్చగాడు పొద్దెరగడ'న్నట్టు ఈమధ్య శ్వేతజాతి దురహంకారాన్ని ఒళ్లంతా పులుముకుంటున్న అమెరికా, అతిగా వ్యవహరిస్తూ ఈ సంరంభాన్ని నీరుగార్చే పోకడ లకు పోతోంది. ఫిఫా రిఫరీ, సోమాలియా క్రీడాకారుడు ఒమర్ అర్టన్ ఈ సంరంభం కోసం మయామీలో దిగిన వెంటనే ఆయన్ను వెనక్కి పంపింది. ఒమర్‌కు దౌత్య వీసా కూడా ఉంది. అతను 'జాతీయ భద్రత'కు ముప్పు తెస్తాడంటోంది అమెరికా. ఇరాన్ బృందానికి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. అరిజోనాలో శిక్షణ మ్యాచ్‌లు నిర్వహించుకోవాల్సిన ఆ బృందం ఈ కారణంగా మెక్సికోకు మార్చుకోవాల్సి వచ్చింది. మ్యాచ్ జరిగే రోజున వచ్చి వెనుదిరగాలట! ఇలాంటి ఆంక్షలు సహజంగానే ఆటగాళ్ల మానసిక స్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. అమెరికా ఉన్మాదం అక్కడితో ఆగలేదు. మ్యాచ్‌లలో ఇరాన్ అభిమానులుగా వచ్చే వారికి సైతం వీసాలు ఎగ్గొట్టింది. షికాగో విమానాశ్రయంలో దిగిన ఇరాక్ బృందం వైస్ కెప్టెన్ ఆయమాన్ హుస్సేనీని నిర్బంధించి, ఏడుగంటలపాటు ప్రశ్నలతో వేధించి, సోదాలు జరిపి విడిచిపెట్టింది. ఆయనతో వచ్చిన బృందం ఫొటోగ్రాఫర్‌ని వెనక్కి పంపింది. సెనెగల్, మొరాకో, ఉజ్బెకిస్తాన్ బృందాల్ని దుస్తులు విప్పించి నేరగాళ్ల మాదిరిగా పరిగణించారు. 90 మంది మొరాకో అభిమానులకూ ఈ 'మర్యాదే' ఎదురైంది. వారి రాకపై సందేహాలున్నాయట! దక్షిణాఫ్రికా బృందం వీసాల కోసం దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ఇంతవరకూ తేల్చలేదు. ఇప్పటికే అమెరికాలో హోటల్ గదులు రిజర్వ్ చేయించుకోవటంతో పలువురికి లక్షల డాలర్లు వృథా అయ్యాయి. చిత్రమేమంటే... ఈ క్రీడాకారులూ, వారి అభిమానుల్లో ఒక్కరంటే ఒక్కరికి కూడా నేరచరిత్ర లేదు. నిజానికి ఉగ్రవాదమంటే వణికే అమెరికా ఈ దేశాలన్నిటిపైనా పలు సందర్భాల్లో దురాక్రమణలకు దిగింది. వాటిని వల్లకాళ్లుగా మార్చింది. అధినేతలను కాల్చిచంపింది. దీన్ని ఏమనాలి? చేసిందంతా చేసి దొంగే 'దొంగ... దొంగ' అని అరిచి నట్టు ఇప్పుడీ వికృత చర్యలేమిటి? విషాదమేమంటే ఇదంతా చూస్తూ కూడా ఫిఫా నోరుమూసుకుని కూర్చోవటం! అమెరికాలో ఫిఫా ఈవెంట్లు జరిగితే సమస్యలొస్తాయే మోనని 2017లో ఒక సందర్భంలో ఫిఫా అధ్యక్షుడు గియానీ ఇన్‌ఫాంటినోను అడిగితే... 'ఫిఫా ఏం చెప్తే అదే చెల్లుతుంది. అమెరికా మొండికేస్తే అక్కడ వేదుకలు రద్దవుతాయి' అని గంభీరంగా చెప్పారు. ఇప్పుడు వీసా నిరాకరణలూ, వేధింపులూ ఆతిథ్యం ఇచ్చే దేశానికి సంబంధించినవని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎందుకీ పిరికితనం? 2013లో బ్రెజిల్‌నూ, 2022లో ఖతార్‌నూ వరల్డ్ కప్ ఈవెంట్‌లు రద్దవుతాయని బెదిరించి, ప్రత్యేక చట్టాలు చేయించినప్పుడు ఈ 'విశాల హృదయం' ఎటుపోయింది? దక్షిణార్ధగోళ దేశాలంటే చులకనా? అప్పట్లో ఖతార్‌లో స్వేచ్ఛ లేదంటూ నోళ్లు నొక్కుకుని నిరసన తెలిపిన జర్మనీ ఆటగాళ్లు ఈసారి అమెరికాలో ఆ సాహసం చేయగలరా? కడివెడు పాలల్లో విషపు చుక్కలా ఉన్న అమెరికా తీరుపై కళ్లుమూసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి ఈవెంట్లపై అందరిలోనూ ఆసక్తిపోతుందని ఫిఫా గుర్తించాలి.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ఆదివారం - 14 - జూన్ - 2026

ఏఐ సంక్షోభం.. ఏం చేయాలో ఆలోచించాలి!



ప్రపంచంలోని టాప్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న జేపీ మోర్గాన్ చేజ్ సీఈఓ జామీ డిమోన్ టెక్నాలజీలో వస్తున్న మార్పులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. మొన్నటి వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతిని తీవ్రంగా వ్యతిరేకించిన డిమోన్.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వల్ల పని దినాలు తగ్గుతాయని అంచనా వేయడం గమనార్హం.

వారానికి 3.5 రోజుల పనే!

బ్లూమ్‌బెర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డిమోన్ మాట్లాడుతూ.. ఏఐ ప్రభావంతో భవిష్యత్ తరాల జీవనశైలి పూర్తిగా మారిపోతుందని పేర్కొన్నారు. 'వచ్చే మూడు నాలుగు దశాబ్దాల్లో మన పిల్లలు వారానికి కేవలం నాలుగు లేదా మూడున్నర రోజులు మాత్రమే పని చేసే స్థాయికి ఏఐ ఉత్పాదకతను పెంచుతుంది' అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత వల్ల పని గంటలు తగ్గి వర్క్-లైఫ్ బ్యాలెన్స్ మెరుగుపడటం అనేది ఒక అద్భుతమైన విషయం అన్నారు.

జేపీ మోర్గాన్‌లో ఇప్పటికే ఏఐ జోరు

కేవలం అంచనాలు వేయడమే కాకుండా, తన బ్యాంకులో ఇప్పటికే ఏఐని భారీగా వినియోగిస్తున్నట్లు డిమోన్ వెల్లడించారు. మోసాల గుర్తింపు, రిస్క్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఎర్రర్ రిడక్షన్ వంటి చాలా విభాగాల్లో ఏఐని వాడుతున్నట్లు చెప్పారు. సంస్థలోని సుమారు 1,50,000 మంది ఉద్యోగులు ఇప్పటికే లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. 'సాంకేతికత ఎప్పుడూ ఉద్యోగాలను మారుస్తూనే ఉంటుంది. కానీ ఏఐ తెచ్చే మార్పులు వేగంగా ఉంటాయి. ప్రభుత్వం, వ్యాపార సంస్థలు ఈ మార్పునకు ఇప్పుడే సిద్ధం కావాలి' అని జామీ డిమోన్ తెలిపారు.

ఉద్యోగ ముప్పుపై హెచ్చరిక

ఒకవైపు ఆశావాదాన్ని ప్రకటిస్తూనే, మరోవైపు ఉద్యోగాల తొలగింపుపై డిమోన్ వాస్తవాలను బయటపెట్టారు. పరిశ్రమలు ఏఐని స్వీకరించే క్రమంలో ఉద్యోగాల నష్టాన్ని తక్కువ అంచనా వేయకూడదని హెచ్చరించారు. రాబోయే ఐదేళ్లలో ఏఐ వల్ల పెరిగే ఉత్పాదకత కారణంగా బ్యాంకులో తక్కువ మంది ఉద్యోగుల అవసరం ఉంటుందని అంగీకరించారు. ఉద్యోగాలు కోల్పోయే వారిని ఎలా ఆదుకోవాలనే అంశంపై ప్రభుత్వాలు, సంస్థలు ఆలోచించాలని సూచించారు.

వర్జిన్ కోకోనట్‌తో వండర్స్..!



సాధారణ కొబ్బరి తోటను ఒక అద్భుతమైన 'సూపర్ ఫుడ్' ఉత్పత్తి కేంద్రంగా, వ్యవసాయ పర్యాటక స్థలంగా మార్చవచ్చా? నిస్సందేహంగా అంటున్నాడు గోవాకు చెందిన యువ రైతు పారిశ్రామికవేత్త రోహన్. తన తండ్రి నాటిన తోట అది. కొబ్బరి కాయలను మాత్రమే అమ్మేవారు. కరోనా తర్వాత ఈ ఫామ్‌పై దృష్టి సారించిన రోహన్ ఈ తోట రూపు రేఖలు మార్చేశారు. ఐదేళ్లలో తన కలను సాకారం చేసుకున్నారు. కొబ్బరి కాయలు, బోండాలు అమ్మే చోట.. కొబ్బరి పాల నుంచి ప్రత్యేక పద్ధతిలో 'వర్జిన్ కోకోనట్ ఆయిల్'ను ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నారు. చెట్టుకు కాసే కాయ నుంచి వర్జిన్ కొబ్బరి నూనె తయారీ వరకు చేసే పనులను స్వయంగా చూడాలనుకునే వారికి ఫామ్ విజిట్‌కు ఆహ్వానిస్తున్నారు. పనిలో పనిగా సంప్రదాయ గోవా గ్రామీణ వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఇటు వ్యవసాయ పర్యాటకం, అటు ఆరోగ్యదాయకమైన నూనె ఉత్పత్తితో మంచి ఆదాయం గడిస్తున్న రోహన్ యువ కొబ్బరి రైతు పారిశ్రామిక వేత్త'గా ఆదర్శప్రాయుడయ్యారు. కొబ్బరైనా మరొకటైనా కేవలం పండించి ముడిసరుకుగా అమ్ముజూపితే రైతుకు దక్కేది మార్కెట్ ధరలో కొంచమే. రూపం మార్చి, కొంచెం వ్యాపార దృష్టిని కలిపి అమ్మటం నేర్చుకుంటేనే రైతుకు ఆర్థిక భద్రత, సుస్థిరత చేకూరుతుంది. రైతులు ఆర్థికంగా నిలబెట్టే మెలకువలు బోధించే నిపుణులు చెబుతుండే ఈ సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటించారు రోహన్. మైక్రోబయాలజిస్ట్‌గా శిక్షణ పొందిన రోహన్ ఎంబీఏ పూర్తిచేసి 2021 వరకు బెంగళూరులో వివిధ సంస్థల్లో దశాబ్దానికి పైగా పనిచేశాడు. కరోనా తర్వాత కుటుంబానికి చెందిన సంప్రదాయ కొబ్బరి తోటపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి గుణాత్మకమైన మార్పు సాధించారు. ఉత్తర గోవాలోని ముల్గావ్ అనే గ్రామంలోని ఒక చిన్న కొబ్బరి తోట వారిది. ఆరోగ్య స్పృహతో కూడిన వర్జిన్ కొబ్బరి నూనె బ్రాండ్‌ను నిర్మించాడు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి వర్జిన్ కొబ్బరి నూనెను ఉత్పత్తి చేస్తున్నారు. స్థానికులకు జీవనోపాధిని కల్పిస్తున్నారు. సాధారణ కొబ్బరి కాయలను ఉత్పత్తి చెయ్యటానికి బదులు సమాజానికి ఔషధగుణాలు కలిగి ఉండే వర్జిన కొబ్బరి నూనెను గౌరవప్రదంగా ఎలా ఉత్పత్తి చేసి లాభదాయకంగా ఎలా అమ్మొచ్చో తెలియజెబుతున్నారు. 'నిదానంగా తయారు చేసిన నిజమైన ఆహారం' గురించి తెలుసుకోవాలనుకునే వారికి చక్కటి వ్యవసాయాధారిత పరిశ్రమను కళ్ల ముందుంచుతున్నారు.

నూనె ఉత్పత్తికి ఆరు గంటలు..

ఆ తోటలో రోహన్ తండ్రి చాన్నాళ్ల క్రితం నాటిన దాదాపు 200 ఎత్తుగా ఎదిగిన కొబ్బరి చెట్లు ఉన్నాయి. 150కి పైగా లేత మొక్కలున్నాయి. సాధారణ కొబ్బరి నూనె తలకు రాసుకునే నూనెగా, కొన్ని సార్లు వంట నూనెగా ఉపయోగించడానికి మించి ప్రజలకు మేలైన ఆరోగ్యాన్నందించే సూపర్‌ఫుడ్‌గా అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అతను నమ్మాడు. కొబ్బరి పాలతో తయారు చేసే వర్జిన్ కొబ్బరి నూనె రూపంలోకి మార్చటానికి రోహన్ వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేశారు. పచ్చి కొబ్బరి నుంచి పాలు తీసిన తర్వాత, ఆ పాల నుంచి ట్రేడ్‌మార్క్ చేసిన 'హాట్ ఎక్స్‌ట్రాక్షన్ యాంటీఆక్సిడెంట్ లాడెన్' పద్ధతిలో పోషకాలు పోకుండా నెమ్మదిగా నూనెను వెలికి తీస్తారు. ఈ ప్రక్రియకు 6 గంటల సమయం పడుతుంది. ఫలితంగా నూనె సహజంగా యాంటీఆక్సిడెంట్లు, లారిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటుంది. తల్లి పాలలో ఉండే ముఖ్యమైన కొవ్వు ఆమ్లం, దాని యాంటీమైక్రోబియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.

మోస్తరు వేడితో నష్టం లేదు

'ఈ ప్రక్రియలో మోస్తరు వేడిని ఉపయోగించటం వల్ల నష్టమేమీ లేదు. విపరీతమైన వేడిని వాడితే నష్టం. స్వచ్ఛతను, విశిష్టతను కాపాడుతూ సూపర్ ఫుడ్‌ని ఉత్పత్తి చేస్తున్నాం' అని రోహన్ వివరించాడు. ఈ తోటలో దేన్నీ వృథాగా పారెయ్యటం లేదు. కొబ్బరి పొట్టును చెట్ల కింద ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఈ పంట వ్యర్థం తిరిగి మట్టిలోకి చేరుతోంది. కొబ్బరి పెంకులను యాక్టివేటెడ్ కార్బన్‌గా మార్చి తిరిగి వినియోగిస్తున్నారు. నూనె ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే పిప్పితో వర్మీకం?ోస్టు తయారు చేస్తున్నారు. కొబ్బరిలోని ప్రతి భాగం పర్యావరణ వ్యవస్థలో పాత్ర పోషించేలా చూసుకోవడమే లక్ష్యమని రోహన్ చెప్పారు.

రోజూ ఒక చెంచా..

'వర్జిన్ కొబ్బరి నూనె పొట్ట ఆరోగ్యం, జీవక్రియ, కొలెస్ట్రాల్ నిర్వహణకు తోడ్పడుతుంది. దానిలోని యాంటీఆక్సిడెంట్లు, ప్రయోజనకరమైన మీడియం--చైన్ ఫ్యాటీ యాసిడ్ అయిన లారిక్ యాసిడ్ ఇందుకు ప్రధాన కారణం. అందుకే ప్రతి రోజూ ఒక చెంచా వర్జిన్ కొబ్బరి నూనెను తీసుకుంటే ఆరోగ్యం..' అంటారు రోహన్. 'నేను వర్జిన్ కొబ్బరి నూనె తీసే పని చేస్తాను. కొబ్బరి కాయల నుంచి కొబ్బరి తీసి ముక్కలు చేసి రుబ్బుతాం. అందులో నుంచి తర్వాత ?లు తీస్తాం. ఇది దాదాపు ఆరు గంటల పాటు నెమ్మదిగా జరిగే ప్రక్రియ' అని ఒక కార్మికుడు చెపారు.

వ్యవసాయ పర్యాటకం

విలువలకు నిలబడుతూ శ్రద్ధగా ఆరోగ్యదాయకమైన, ?ోషకవంతమైన వ్యవసాయోత్పత్తులను ఉత్పత్తి చేసే వ్యవసాయ క్షేత్రం పర్యాటక కేంద్రంగా కూడా పేరుగాంచుతుందనటానికి రోహన్ క్షేత్రమే ఉదాహరణ. ఆసక్తి గల వారు బుక్ చేసుకొని 2.5 గంటల వ్యవసాయ ఆధారిత అనుభవాలను చవిచూస్తున్నారు. అతిథులు కొబ్బరి తోటల గుండా నడుస్తూ విషయాలు తెలుసుకుంటారు. చెట్టు నుంచి కాయలు కోయటం దగ్గరి నుంచి నూనె తయారీ వరకు జరిగే పనులన్నిటినీ చూస్తారు. స్థానిక పదార్థాలను ఉపయోగించి గ్రామీణ మహిళలు వండిన సాంప్రదాయ గోవా భోజనంతో ఈ అనుభవం ముగుస్తుంది. 'ఇది ఎక్కువ మందిని ఆకర్షించే పర్యాటకం కాదు. జీరో వేస్ట్ క్షేత్ర నిర్వహణ, ఆరోగ్యదాయకమైన ఆహారంపై సంభాషించడానికి మేం ఒక బ్యాచ్‌లో కొద్ది మందికి మాత్రమే ఆతిథ్యం ఇస్తామ'ని రోహన్ స్పష్టం చేశారు. త్వరలో కొబ్బరితో చిరుతిండ్లను ఉత్పత్తి చెయ్యనున్నామన్నారు. టోక్యోకి చెందిన అంతర్జాతీయ పర్యాటక సంస్థ స్కాల్ ఇంటర్నేషనల్ నుంచి గుర్తింపు దక్కటం ఆనందదాయకమని ఆయన సంబరపడుతున్నారు.

ఏఐపై అత్యంత భారీ పెట్టుబడులు

240 బిలియన్ డాలర్లకు కట్టుబాటు

ఏఐ సదస్సులో దిగ్గజాల వెల్లడి


జాబితాలో ఆర్ఐఎల్, అదానీ, గూగుల్, టాటా

ప్రభుత్వ గణాంకాల విడుదల

ఇటీవల నిర్వహించిన 2026 ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో భారీ పెట్టుబడులకు తెరలేచినట్లు ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. ఏఐపై కార్పొరేట్ దిగ్గజాలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌సహా అదానీ గ్రూప్, గూగుల్, టాటా, లైటస్పీడ్ వెంచర్స్ తదితరాలు ఉమ్మడిగా 240 బిలియన్ డాలర్లు(రూ. 21.84 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేసేందుకు కట్టుబాటును ప్రదర్శించాయి. గత నెల 16--21 మధ్య నిర్వహించిన ఏఐ సదస్సు సుమారు 6 లక్షల మంది హాజరైన అతిపెద్ద ఈవెంట్‌గా నిలుస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 100 దేశాల నుంచి ప్రతినిధులు, 20 అంతర్జాతీయ సంస్థలు వీటిలో పాలుపంచుకున్నట్లు వెల్లడించింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫౌండేషన్ మోడళ్లు, హార్డ్‌వేర్, అప్లికేషన్లు తదితర విభాగాలలో 200 బిలియన్ డాలర్లకుపైగా ఏఐ సంబంధిత పెట్టుబడులకు కట్టుబాటు కనిపించినట్లు తెలియజేసింది.

దిగ్గజాలు ఇలా..

ఏఐ సదస్సులో డైవర్సిఫైడ్ దేశీ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏఐ ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై 110 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసేందుకు ప్రణాళికలు ప్రకటించింది. ఏడేళ్లలో వీటిని వెచ్?చంచనున్నట్లు తెలియజేసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2035కల్లా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలు వెల్లడించింది. జనరల్ కేటలిస్ట్ ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్‌కు కమిట్‌మెంట్‌ను ప్రకటించింది. ఈ బాటలో లైటస్పీడ్ వెంచర్ పార్ట్‌నర్స్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమని తెలియజేసింది. గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ కొత్తగా ఇండియా-- యూఎస్ సబ్‌సీ కేబుల్ మార్గంసహా.. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలు వెల్లడించారు. వీటిలో విశాఖపట్టణంలోని ఏఐ హబ్ సైతం కలసి ఉంది. ఇక టాటా గ్రూప్ ఏఐ రెడీ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్‌ఏఐతో భాగస్వామ్యాన్ని ప్రకటించడం గమనార్హం! ఈ సదస్సులో దేశ సావరిన్ కంప్యూట్ సామర్థ్యాన్ని విస్తరించనున్నట్లు కీలక ప్రకటన వెలువడింది. ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా ఇప్పటికే ఏర్పాటు చేసిన 38,000 జీపీయూలకు జతగా కొద్ది వారాలలో మరో 20,000 జీపీయూలకు తెరతీయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో నేషనల్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరింత పటిష్టంకానుంది. 850 ఎగ్జిబిటర్లతో 10 థిమాటిక్ పెవిలియన్లతో ఏర్పాటైన ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఏఐ ఎగ్జిబిషన్‌లలో ఒకటిగా నిలిచినట్లు ప్రస్తావించింది.



పోషక లోపాలు తీర్చే చొప్ప!

పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ పద్ధతులతో పశుపోషణలో సత్ఫలితాలు

దేశంలో పశువుల పోషకాహార లోటును పరిష్కరించడానికి పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ ఒక సమర్థవంతమైన, సుస్థిరమైన పరిష్కారం. పంటలు పెరిగే దశలోనే వాటిలో అవసరమైన పోషకాల (జింక్, ఇనుము, రాగి వంటి సూక్ష్మపోషకాల) పరిమాణాన్ని, వాటి జీవ లభ్యతను సస్యవిజ్ఞాన పద్ధతుల్లో పెంపొందించుడాన్నే బయోఫోర్టిఫికేషన్ అంటారు.

బయోఫోర్టిఫికేషన్ మూడు విధాలు:

1. నేల ద్వారా ఎరువుల వినియోగం.. పొలం మట్టిలో లోపించిన పోషకాలను లేదా సూక్ష్మపోషకాలను నీటిలో కలిపి నేలకు అందిస్తారు.

2. పంటులపై పిచికారీ చేయడం.. ఎరువులను ద్రవరూపంలో నేరుగా మొక్కల ఆకులపై పిచికారీ చేస్తారు. దీని వల్ల మొక్కలు పోషకాలను వేగంగా గ్రహిస్తాయి.

3. సూక్ష్మజీవుల ప్రయోగం.. నేలలో ప్రయోజనకరమైన సూక్ష్మజీవులను మట్టిలో కలుపుతారు. తద్వారా మొక్కలు నేల నుంచి పోషకాలను తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది.

నత్రజని ప్రాముఖ్యత

పంట అభివృద్ధికి, పశుగ్రాస ఉత్పత్తికి నత్రజని చాలా కీలకమైన పోషకం. ఇది ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు, పత్రహరితం, ఇతర ముఖ్యమైన అణువుల నిర్మాణానికి అవసరం. నత్రజని ఎరువులు మేత నాణ్యతను, ముఖ్యంగా పొడి పదార్థం, ముడి మాంసకృత్తుల సాంద్రతను పెంచుతాయి. పరిశోధనా ఫలితాల ప్రకారం, హెక్టారుకు 25 టన్నుల పశువుల ఎరువు వాడినప్పుడు, మొక్కజొన్న గ్రాసంలో జింక్ (15.3%), రాగి (7.5%), మాంగనీస్ (28.4%), ఇనుము (15.6%) వంటి సూక్ష్మపోషకాల స్థాయిలు పెరిగాయి. నత్రజని (120 కిలోలు/హెక్టారు)ని పశువుల ఎరువుతో కలిపి వాడటం వల్ల పశుగ్రాసంలో ముడి ప్రొటీన్లు 36.56% వరకు పెరిగినట్లు పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

గొర్రెల్లో జింక్ లోపం పోయింది

మొక్కజొన్న, అలసంద వంటి పశుగ్రాస పంటల పెరుగుదలకు, అధిక దిగుబడికి జింక్ చాలా ముఖ్యం. పశుగ్రాసంలో జింక్ లోపం ఉంటే పశువుల ఎదుగుదల తగ్గటం, పునరుత్పత్తి సమస్యలు, ఎముకలు, చర్మ కణజాలం దెబ్బతినటం జరుగుతాయి. 2020లో డా. గిరిధర్ బృందం బెంగళూరులో (ఐసీఏఆర్--ఎన్ఐఎన్‌పీ) ఒక అధ్యయనం చేసింది. జింక్ ఎరువులను నేలలో వేసి పండించిన జొన్న చొప్పను జింక్ లోపం ఉన్న గొర్రెలకు 120 రోజులపాటు ప్రయోగాత్మకంగా తినిపించారు. హెక్టారుకు 25 కిలోల జింక్ సల్ఫేట్ వేస్తే జొన్న చొప్ప దిగుబడి హెక్టారుకు 4.2 టన్నులు పెరిగింది. చొప్పలో జింక్ పరిమాణం 14.4 పీపీఎం మేర వృద్ధి చెందింది. బయోఫోర్టిఫైడ్ చొప్ప తిన్న గొర్రెల్లో జింక్ స్థాయి పెరగటంతో పాటు.. రక్తంలోని జింక్ పరిమాణం పెరిగింది. వ్యాధి నిరోధక శక్తి పెరిగింది.



రాగితో పెరిగిన దిగుబడి

పరిశోధనల ప్రకారం, ఓట్స్ పశుగ్రాస పంటకు నేల ద్వారా హెక్టారుకు 6 కిలోల రాగి అందించడం వల్ల దాని జీవలభ్యత పెరిగి దిగుబడి మెరుగుపడింది. అలాగే, విత్తిన 60--90 రోజుల్లో ఆకులపై 0.2% రాగిని పిచికారీ చేయటం వల్ల రాగి గ్రహణ శక్తి, దిగుబడి, ప్రొటీన్స్ గణనీయంగా పెరిగాయి. డా. సి.హెచ్. రామకృష్ణ బృందం హైదరాబాద్‌లో చేసిన పరిశోధన ఫలితాల ప్రకారం.. నేలకు హెక్టారుకు 25 కిలోల చొప్పున జింక్ సల్ఫేట్‌ను సిఫారసు చేసిన ఎరువులతోపాటు దుక్కిలో వేస్తే.. పచ్చిమేతలో అత్యధిక జింక్ సాంద్రత (41.4 పీపీఎం) నమోదైంది. అలాగే, విత్తిన 15, 30, 45, 60 రోజుల తర్వాత 1% అన్నభేదిని ఆకులపై పిచికారీ చేస్తే అత్యధిక ఇనుము సాంద్రత (155.3 పీపీఎం) నమోదైంది. అంతేకాకుండా, ఈ పద్ధతులు సైలేజ్ (పాతరగడ్డి)లోని పోషక విలువలను కూడా మెరుగుపరిచాయి. అందువల్ల, ఇటువంటి బయోఫోర్టిఫైడ్ పశుగ్రాసం లేదా సైలేజ్‌ను ఎక్కువ కాలం మేతగా ఇవ్వడం వల్ల గొర్రెలలో శరీర బరువు, సగటు రోజువారీ పెరుగుదల, రక్తంలోని ఖనిజాల స్థాయిలను మెరుగుపరచవచ్చని నిరూపితమైంది. ఈ విధానం వల్ల నేల సారం పెరిగి పశుగ్రాస దిగుబడి పెరగడమే కాకుండా, ఇటు పశువుల్లో అటు మనుషుల్లోనూ ఉన్న ఖనిజ లవణాల లోపాలను సరిదిద్దవచ్చని ఈ అధ్యయనం వెల్లడించింది.

జీవన ఎరువుల ప్రాముఖ్యత

రసాయన ఎరువులు మితిమీరి వాడకం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా, పశుగ్రాసంలో పోషకాల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. ఈ సవాలును ఎదుర్కోవడంలో మొక్కల పెరుగుదల ప్రోత్సహించే అజోటోబాక్టర్, అజోస్పిరిలియం వంటి జాతుల జీవన ఎరువులు కీలకపాత్ర పోషిస్తాయి. జీవసంబంధమైన నత్రజని స్థిరీకరణ, ఫాస్ఫేట్ కరిగింపు, ఫైటోహార్మోన్ల ఉత్పత్తి వంటి చర్యల ద్వారా పోషకాల లభ్యతను పెంచుతాయి. ఇవి జీవసంబంధంగా నత్రజనిని స్థిరీకరించడం ద్వారా పంటల నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తాయి. ఈ సుస్థిర పద్ధతులను అవలంబించడం వల్ల నేల సారాన్ని కాపాడుకుంటూనే పశుపోషణను లాభసాటిగా మార్చుకోవచ్చు.

గణనీయమైన మార్పు..

సుస్థిర వ్యవసాయ పద్ధతులతో కూడిన బయోఫోర్టిఫికేషన్ వ్యూహాల అమలు ద్వారా దేశ పశుపోషణ రంగంతోపాటు, ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చు. అయితే, పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ ద్వారా మేత పోషక విలువను పెంచే పద్ధతి అమలుకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. నేలలోని పోషక అసమతుల్యతలు, ఉదాహరణకు అధిక ఫాస్ఫరస్ స్థ?థయిలు జింక్ శోషణను నిరోధించడం వంటివి మొక్కల పోషక గ్రహణ శక్తిని దెబ్బతీస్తున్నాయి. వేడిగాలులు, కరువులు, వర్షపాతంలో ఒడిదుడుకులు వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులు పంట పెరుగుదలను, పోషకాల గ్రహణను నిరోధిస్తాయి. ఆర్థిక, సామాజిక అంశాలు కూడా ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తున్నాయి. సూక్ష్మపోషక ఎరువులు, అధునాతన సాంకేతికతలతో కూడిన ఖర్చులు ఎక్కువగా ఉండటం వల్ల చిన్న రైతులు ఇటువంటి నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించలేక పోతున్నారు. పశుగ్రాస పంటల బయోఫోర్టిఫికేషన్ పద్ధతులపై మరింత పరిశోధన జరగాలి. ఖర్చు--ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.

చాట్‌జీపీటీని బాయ్‌కాట్ చేసిన 25 లక్షల మంది!



అమెరికా రక్షణ శాఖతో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐ సేవలపై వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయి. చాట్‌జీపీటీని బహిష్కరించాలంటూ ప్రతిజ్ఞకు పిలుపునిచ్చిన ఒక వెబ్‌సైట్.. ఇప్పటికే సుమారు 25 లక్షల మంది వినియోగదారులు చాట్‌జీపీటీని బాయ్‌కాట్ చేసినట్లు పేర్కొంది. 900 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ఓపెన్‌ఏఐ గత వారం అమెరికా రక్షణ శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రక్షణ శాఖ తన వర్గీకృత నెట్‌వర్క్‌లో ఏఐ మోడల్‌ను అమలు చేయడానికి అనుమతి లభించింది. ఈ డీల్‌తో వినియోగదారుల అసంతృప్తి పెరుగుతోందని ఆ వెబ్‌సైట్ వెల్లడించింది. సంతకాల సంఖ్య, సోషల్ మీడియా షేర్లు, యాప్ వినియోగ డేటా ఆధారంగా ప్రజలు చాట్‌జీపీటీపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొంది. "అమెరికన్లతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూజర్లను చాట్‌జీపీటీ నుంచి నిష్క్రమించడానికి మేము సమన్వయం చేస్తున్నాం. వినియోగదారుల చర్యల ద్వారా ఓపెన్‌ఏఐకు స్పష్టమైన సందేశం పంపవచ్చు" అని వెబ్‌సైట్ పేర్కొంది. ఇదిలా ఉండగా, సెన్సార్ టవర్ విశ్లేషణ ప్రకారం.. పెంటగాన్ నుంచి తప్పుకొన్న ఆంథ్రోపిక్ రూపొందించిన 'క్లాడ్' చాట్‌బాట్ యాప్, అమెరికాలో యాపిల్ యాప్ స్టోర్ చార్టుల్లో చాట్‌జీపీటీ యాప్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరినట్లు సమాచారం. అలాగే టెక్‌క్రంచ్ నివేదిక ప్రకారం.. గత శనివారం చాట్‌జీపీటీ మొబైల్ యాప్ యూఎస్‌లో అన్‌ఇన్‌స్టాల్‌ల సంఖ్య రోజుకు 295 శాతం పెరిగినట్లు వెల్లడైంది.


ప్రియ మిత్రుడు
చందు @ మౌనిక
దంపతులు
15 వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
15 సంవత్సరాల అండమైన ప్రయాణం..
ఇకనుంచు మీ జీవితంలో సుఖం, శాంతి, ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో నిండి
ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.
ఇట్లు
మీ మిత్రులు
సోమ శ్రీనివాస్
పల్లపు జగన్
కాళిదాస్
ఓరుగంటి మల్లేష్ సురేష్ లింగం
ఓళ్ల రాజు
రవి
కిరణ్
అరుణ్